



RNI - TELTEL/2023/87644

# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.

సంచిక : 263 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | 13-1 -2026 పేజీలు-8 | వెల: రూ. 5.00

## పీఎస్ఎల్వీ సీ-62 విఫలం!.

### కొత్త ఏడాదిలో ఇస్రో తొలి ప్రయోగం ఫెయిల్

- మూడో దశలో అంతరాయం
- కక్ష్యలోకి చేరని 16 శాటిలైట్లు
- పీఎస్ఎల్వీ ఫెయిల్ కావడం వరుసగా ఇది రెండోసారి



శ్రీహరికోట

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) కొత్త ఏడాదిలో చేపట్టిన తొలి ప్రయోగం విఫలమైంది. సోమవారం ప్రయోగించిన పీఎస్ఎల్వీ-సీ62 రాకెట్ నిర్దేశిత కక్ష్యను చేరుకోలేకపోయింది. ఓ విదేశీ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ సహా 16 శాటిలైట్లను ఇది మోసుకెళ్లింది. ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ మాట్లాడుతూ, ఈ రాకెట్‌ను నిర్దేశిత ఎత్తుకు నెట్టడానికి మూడో దశలో స్ట్రాప్-ఆన్ మోటార్స్ బలాన్ని అందిస్తున్నపుడు దీని ప్రయాణం దారి తప్పినట్లు, రాకెట్‌లో అంతరాయాలు ఏర్పడినట్లు గుర్తించామన్నారు. దీనికి కారణాన్ని తెలుసుకోవడానికి సునిశిత విశ్లేషణ ప్రారంభమైందని చెప్పారు. నిర్దేశిత కక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టడం సాధ్యం కాలేదని, మొత్తం -మిగతా 2 లో



సైబర్ క్రైంపై రాష్ట్ర పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలి



# ట్రాఫిక్ రూల్స్ కఠినతరం

### హద్దులు దాటితే వాహనదారుడి ఖాతా నుంచే చలాన్లు కట్

- విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాలి
- ప్రతి మూడు నిమిషాలకు ఓ నిండు ప్రాణం బలి
- రవాణా శాఖ బలోపేతానికి 'ఉన్నతస్థాయి కమిటీ'
- 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి





హైదరాబాద్

రోడ్డు ప్రమాదాలను రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన సమస్యగా పరిగణిస్తోందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలను కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించారు. చలాన్లకు ముందే నిబంధనలు అమలు చేయాలని తెలిపారు. నిబంధనలు పాటించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రూల్స్ బ్రేక్ చేసిన వాహనదారులపై చలాన్లు వేయడం, మళ్లీ డిస్కౌంట్ ఇవ్వడమేంటని ప్రశ్నించారు. చలాన్లపై డిస్కౌంట్లు వద్దొవాహనదారుడ -మిగతా 2 లో



## మన బంధం మానవాళికి ముఖ్యం

### జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి కైట్ ఫెస్టివల్ షురూ


- జర్మన్ యూనివర్సిటీలు భారత్‌లో క్యాంపస్‌లు ప్రారంభించాలి
- ద్వైపాక్షిక చర్చల్లో ప్రధాని మోడీ

సబర్మతి:

భారత్– జర్మనీ ఆర్థిక వ్యవస్థల మధ్య సహకారం మానవాళికి ముఖ్యమని ప్రధాని మోడీ అభిప్రాయపడ్డారు. జర్మన్ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. రష్యా– ఉక్రెయిన్, గాజా సహా అనేక ప్రాంతీయ, అంతర్జాతీయ సమస్యలపై చర్చించి నట్టు తెలిపారు. ఆసియా పర్యటనలో భాగంగా మొదటగా భారత్‌కు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో సమావేశమైన -మిగతా 2 లో

## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిని నేనే..

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన
- అధికార మార్పిడి సజావుగా జరిగే వరకూ అమెరికాయే నడుపుతుంది : ట్రంప్
- సామాజిక మాధ్యమంలో పోస్ట్



న్యూఢిల్లీ,

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనను తాను వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిగా తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో ప్రకటించుకున్నారు. దీంతో చమురు సంపన్న దక్షిణ అమెరికా దేశమైన వెనెజువెలాలో అమెరికా పాత్ర మరోసారి చర్చనీయాంశంగా మారింది. ట్రూత్ సోషల్‌లో ఆదివారం ట్రంప్ తన అధికారిక హోదాను వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడు, 2026 జనవరి నుంచి అని ప్రకటించుకుంటూ అమెరికాకు 45వ, 47వ అధ్యక్షుడు, 2025 జనవరి 20 నుంచి అని కూడా తెలియచేశారు. వెనెజువెలాపై భారీ స్థాయిలో సైనిక దాడి జరిపిన కొన్ని వారాల తర్వాత ట్రంప్ తన అధికారిక హోదాను అనూహ్యంగా -మిగతా 2 లో




## తెలంగాణ పిటిషన్‌కు విచారణ అర్హత లేదు

- మహారాష్ట్ర, కర్నాటక వాదనలూ వినాల్సి ఉంది
- సివిల్ సూట్‌తో రావాలని సుప్రీంకోర్టు సూచన
- పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై రిట్ పిటిషన్ ఉపసంహరణ

న్యూఢిల్లీ

పోలవరం–నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు సంబంధించి సుప్రీంకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధికారికంగా ప్రకటించారు. పిటిషన్ ఉపసంహరణ నేపథ్యంలో కేసును డిస్పోజ్ చేసినట్టుగా ధర్మాసనం వెల్లడించింది. పోలవరం ప్రాజెక్టు నుంచి నల్లమల సాగర్‌కు నీటిని తరలించే లింక్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. -మిగతా 2 లో

# భూకబ్జాలపై ఉక్కుపాదం

### అక్రమార్కుల భరతం పడతాం

- రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు
- పేదలు, ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు : రెవెన్యూ మంత్రి పొంగులేటి
- కూకట్‌పల్లిలో ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి శంకుస్థాపన





హైదరాబాద్

భూకబ్జాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అక్రమార్కుల భరతం పడతామని చెప్పారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్‌పల్లి మండలంలో ఎస్ఎస్ఆర్ బిల్డర్స్ నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా తీర్చిదిద్దే దిశగా -మిగతా 2 లో




## జిల్లాలు రద్దు చేస్తే అగ్గి పుట్టిస్తాం

- కాంగ్రెస్ పాలనలో ఆగిన పల్లె ప్రగతి
- కేసీఆర్ పాలనలో మైగ్రేషన్ నుంచి ఇరిగేషన్‌గా మార్చాం
- మున్సిపల్ ఎన్నికల నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర
- బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

మహబూబ్‌నగర్

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పల్లెల్లో ఉన్న ట్యాంకర్ల ఇంజిన్‌లో డీజిల్ లేదు.. ట్యాంకర్‌లో నీళ్లు లేవు.. పల్లె ప్రగతి ఆగింది.. అని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల సర్పంచులకు సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎంబీసీ మైదానంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సన్మాన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పల్లెలు అభివృద్ధిలో పట్టణాలతో పోటీపడే వాతావరణం ఉండేదని అన్నారు. పార్కులు, -మిగతా 2 లో




## గ్రోక్‌పై రెండు దేశాలు బ్యాన్


- గ్రోక్ నకిలీ, అశ్లీల డీప్‌ఫేక్ చిత్రాలను సృష్టించిందనే ఆరోపణ
- ఇండోనేషియా, మలేషియా దేశాలు దీనిని తాత్కాలికంగా నిషేదం
- గోక్‌లో మహిళలు, పిల్లలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది నకిలీ నకిలీ, అశ్లీల డీప్‌ఫేక్ చిత్రాలను సృష్టి

వాషింగ్టన్

ప్రపంచ ధనవంతుడు ఎలోన్ మస్క్‌కు చెందిన యొక్క ప్రసిద్ధ ఎఐ చాట్‌బాట్ గ్రోక్ మరోసారి వివాదంలో చిక్కుకుంది. గ్రోక్ నకిలీ, అశ్లీల డీప్‌ఫేక్ చిత్రాలను సృష్టించిందనే ఆరోపణల నేపథ్యంలో ఇండోనేషియా, మలేషియా దేశాలు దీనిని తాత్కాలికంగా నిషేధించాయి. గ్రోక్‌లో మహిళలు, పిల్లలను లక్ష్యంగా చేసుకొని కొంతమంది నకిలీ నకిలీ, అశ్లీల డీప్‌ఫేక్ చిత్రాలను సృష్టిస్తున్న క్రమంలో ఈ రెండు దేశాలు గ్రోక్ ఎఐపై కఠినమైన చర్యలు తీసుకున్నాయి. గ్రోక్ టెక్నాలజీ డిజిటల్ ప్రపంచంలో కొత్త ముప్పుగా మారిందని ఇండోనేషియా, మలేషియా దేశాలు పేర్కొన్నాయి. కాగా, గ్రోక్ ద్వారా అశ్లీల, అభ్యంతరకరమైన కంటెంట్ వ్యాప్తి చెందడంపై ఇటీవల భారత ప్రభుత్వం కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. గ్రోక్ ద్వారా సృష్టిస్తున్న ఈ కంటెంట్ ప్రజల అనుమతి లేకుండా సృష్టించబడుతోంది. ఇది వారి గౌరవం, భద్రతకు ముప్పు కలిగిస్తుంది. -మిగతా 2 లో

## బెంగాల్‌లో 2 నిపా వైరస్ కేసులు

2 లో



# పీఎస్ఎల్‌వీ సీ-62 విఫలం!.

మొదటి తరువాయి

16 ఉపగ్రహాలు రోదసిలో పడిపోయాయని తెలిపారు.
ఇదిలావుండగా, ఇస్రో వర్గాల కథనం ప్రకారం, పీఎస్ఎల్‌వీ మిషన్ మూడో దశలో విఫలమవడం వరుసగా ఇది రెండోసారి. నిరుడు మే నెలలో చేసిన ప్రయత్నం మోటార్ ప్రెజర్ సమస్య వల్ల విజయవంతం కాలేదు. ఇస్రో మాజీ శాస్త్రవేత్త ఒకరు మాట్లాడుతూ, సమాచారాన్ని సేకరించి, విశ్లేషించి, అర్థం చేసుకుని, అవసరమైన దిద్దుబాటు చర్యలు చేపట్టడానికి కొంత సమయం పడుతుందన్నారు. 22.5 గంటల కౌంట్‌డౌన్ ముగిసిన తర్వాత సోమవారం ఉదయం 10.18 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించారు.
ఇది దూసుకెళ్తుండగా దాని వివరాలను ప్రత్యక్ష ప్రసారంలో శాస్త్రవేత్తలు వెల్లడించారు. ప్రారంభ దశలు ప్రణాళికకు అనుగుణంగానే జరిగాయి. "థర్డ్ స్టేజ్ ఇగ్నైటెడ్" అనే ప్రకటన రావడంతో మిషన్ కంట్రోల్ సెంటర్‌లో బాధాకరమైన నిశ్శబ్దం తాండవించింది. ఈ మిషన్ ఖర్చు ఎంతన్నది ఇస్రో వెల్లడించలేదు. అయితే గత పీఎస్ఎల్‌వీ ప్రయోగాలకు రూ.250-300 కోట్లు ఇస్రో ఖర్చు పెట్టినట్టు సమాచారం.

**16 శాటిలైట్లు కోల్పోయాం..**

పీఎస్ఎల్‌వీ సీ62 విఫలం కావడంతో 16 శాటిలైట్లను కోల్పోయాం. ఇందులో ప్రధానమైనది ఈవోఎస్-ఎన్1 లేదా అన్వేష. ఇది ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్. దీనిని డీఆర్‌డీవో నిర్మించింది. దీనిని భూమి మీద నుంచి 511 కి.మీ. ఎత్తులో ప్రవేశపెట్టవలసి ఉంది. ఈవోఎస్-ఎన్1 అనేది హైపర్‌స్పెక్ట్రల్ ఇమేజింగ్ శాటిలైట్. భూమిపైగల మట్టి, నీరు, లోహాలు, చెట్లు, కాంక్రీట్ నిర్మాణాలు వంటివాటిపైన పడే సూర్య కాంతి పరావర్తనాల ఆధారంగా వాటిని ఏ మెటీరియల్‌తో తయారు చేశారో గుర్తించడానికి దోహదపడుతుంది. ప్రజా అవసరాలు, వ్యూహాత్మక కార్యకలాపాలకు ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుంది.
దీనితోపాటు దేశవిదేశాలకు చెందిన మరో 15 ఉపగ్రహాలను కూడా పీఎస్ఎల్‌వీ సీ62 మోసుకెళ్లింది. వీటిలో అయుఐశాట్, సీజీయూశాట్, ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్ ఉన్నాయి. ఆయుఐశాట్ భారత దేశపు తొలి ఇన్-ఆర్బిట్ ఫ్యూయలింగ్ శాటిలైట్. సీజీయూశాట్‌ను విద్యార్థులు అభివృద్ధి చేశారు. ఇది లో ఎర్త్ ఆర్బిట్ శాటిలైట్. దీనిని ఎమర్జెన్సీ కమ్యూనికేషన్స్, విపత్తు నిర్వహణ కోసం డిజైన్ చేశారు.

# మన బంధం మానవాళికి ముఖ్యం

మొదటి తరువాయి

నేపథ్యంలో మోడీ ఈ వ్యాఖ్యలు చేశారు. విద్యా రంగంలోనూ ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచేందుకు రోడ్‌మ్యాప్‌పై చర్చించారు. గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో ఇరు దేశాధినేతలు ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించారు. ఇందులో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్, విదేశాంక కార్యదర్శి విక్రమ్ మిస్రీ పాల్గొన్నారు. వాణిజ్యం సహా పెట్టుబడులు, శాస్త్ర, సాంకేతికం, విద్య, నైపుణ్యం, రక్షణ, భద్రత, పరిశోధన రంగాల్లో సంబంధాల బలోపేతంపై చర్చించారు.
కైట్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన ప్రధాని
అంతకుముందు గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను ప్రధాని మోడీ ప్రారంభించారు. జర్మనీ ఛాన్స్‌లర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌తో కలిసి ఆయన గాలిపటం ఎగురవేశారు. ప్రాంగణంలో సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. మెర్జ్‌తో కలిసి సబర్మతి ఆశ్రమాన్ని సందర్శించిన ప్రధాని మోడీ మహాత్మా గాంధీకి నివాళులు అర్పించారు.

## వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిని నేనే..

మొదటి తరువాయి

విధంగా ప్రకటించారు. అమెరికా దళాలు తమ సైనిక ఆపరేషన్‌లో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఫోరెస్‌ని అరెస్టు చేసి న్యూయార్క్‌కు తరలించాయి. ప్రస్తుతం వారిద్దరూ నార్కో-టెర్రరిజం అభియోగాలను అమెరికాలో ఎదుర్కొంటున్నారు. సురక్షితమైన, సరైన, న్యాయపరమైన అధికార మార్పిడి జరిగే వరకు వెనెజువెలా పాలనను అమెరికా పర్యవేక్షిస్తుందని ట్రంప్ సైనిక ఆపరేషన్ తర్వాత ప్రకటించారు. మరో నాయకత్వ శూన్యత ఏర్పడడం వెనెజువెలా ప్రయోజనాలకు హాని చేయగలవని కూడా ట్రంప్ చెప్పుకొచ్చారు. మదురో పదవీచ్యుతి అనంతరం వెనెజువెలా ఉపాధ్యక్షురాలు, చమురు మంత్రి డెల్సీ రోడ్రిగ్స్ గత వారం ఆపద్ధర్మ అధ్యక్షురాలిగా ప్రమాణం చేశారు. అయితే వెనెజువెలా ఆపద్ధర్మ ప్రభుత్వం అమెరికాకు 3 నుంచి 5 కోట్ల బ్యారెళ్ల అత్యంత నాణ్యతతో కూడిన చమురును అప్పగిస్తుందని కూడా ట్రంప్ ప్రకటించారు. రెండు దేశాలకు ప్రయోజనం చేకూరే విధంగా డబ్బు లావాదేవీలను అమెరికా ప్రభుత్వం చూసుకుంటుందని ఆయన వెల్లడించారు. వెంటనే ఈ ప్రణాళికను అమలు చేసే బాధ్యతలను ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్‌కు అప్పగించిన ట్రంప్ వెనెజువెలా నుంచి చమురును అమెరికా రేవులకు నౌకల ద్వారా తరలించాలని ఆదేశించారు. త్వరలోనే క్యూబాకు చమురు సరఫరా, ఆర్థిక సహాయాన్ని నిలిపివేయనున్నట్లు కూడాట్రంప్ హెచ్చరించారు. ట్రంప్ తన సోషల్ మీడియాలో తనను తాను వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షుడిగా ప్రకటించుకున్నప్పటికీ ఇది వికిపీడియాలో కాని ఇతర పబ్లిక్ రికార్డుల్లో కూడా ఇప్పటివరకు చోటుచేసుకోలేదు.

# జిల్లాలు రద్దు చేస్తే అగ్గి పుట్టిస్తాం

మొదటి తరువాయి

శ్మశాన వాటికలు, మొక్కల పెంపకం, గ్రామసభలు, క్రీడా మైదానాలు ఇలా అనేక కార్యక్రమాలతో ప్రగతిని పరిగెత్తించిన రోజులు ఇప్పుడు కనిపించడం లేదన్నారు. కళ్యాణలక్ష్మి మొదలుకొని రైతుబంధు వరకు ఏ ఒక్క పథకం కాంగ్రెస్ పాలనలో అమలు కావడం లేదని ఆరోపించారు. రెండేండ్ల పాలనలో ఏ ఒక్క పనీ మొదలు పెట్టలేదన్నారు. కొత్త పనులు చేయలేక అసమర్థ ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకొని.. బూతు మాటలతో ప్రతిపక్ష పార్టీల నాయకులను బెదిరించడమే పనిగా పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డిని ప్రజలు ఎక్కడికక్కడ నిలదీయాలని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో 40 శాతం సర్పంచులను గెలుచుకున్న గులాబీ దళం.. రాబోయే మున్సిపల్ ఎన్నికలు మొదలుకొని ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో జైతయాత్రను కొనసాగించాలని పిలుపునిచ్చారు. పాలమురు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు బీఆర్ఎస్ పాలనలో 90 శాతం పూర్తి చేస్తే.. మిగిలిన 10 శాతం పనులు కూడా పూర్తి చేయకుండా నీళు ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో పాలమూరు జిల్లాను మైగ్రేషన్ నుంచి ఇరిగేషన్‌గా మార్చామని చెప్పారు. 17న ముఖ్యమంత్రి ఈ జిల్లాకు వచ్చే ముందు.. ఐటీ పార్కులో 13 పరిశ్రమలు ఎందుకు వెళ్లిపోయాయో, కొత్తగా ఒక్క పరిశ్రమను కూడా ఎందుకు తేలేదో ప్రజలకు సమాధానం చెప్పి రావాలని సవాల్ విసిరారు. జిల్లాలను రద్దు చేస్తే అగ్గి పుట్టిస్తామని హెచ్చరించారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, అలంపూర్ విధేయుడు, వివిధ అనుబంధ సంఘాల కార్పొరేషన్ల మాజీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ కఠినతరం

మొదటి తరువాయి

బ్యాంక్ అకౌంట్ నుంచి నేరుగా చలాన్ల డబ్బులు కట్ అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో బ్యాంకులతో అనుసంధానం కావాలని పోలీస్‌శాఖను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ యూసుఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర పోలీస్ శాఖ నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. రవాణా శాఖలో పని చేస్తున్న ఉద్యోగుల్లో కొంత మంది ఈ ఉద్యోగాన్ని డిమోషన్‌లా భావిస్తున్నారని అన్నారు. డీజీస్థాయి లేదా అదనపు డీజీస్థాయి అధికారి పర్యవేక్షణలో రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తామని తెలిపారు. సమాజంలో నేరాల విషయంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా పోలీస్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మన దేశంలో ప్రతి నిమిషం ఒక రోడ్డు ప్రమాదం జరుగుతోందని, ప్రతి మూడు నిమిషాలకు ఓ నిండు ప్రాణం బలవుతోందని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యుద్ధంలో సైనికుల కంటే ఎక్కువగా రోడ్డు ప్రమాదాల్లోనే చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ట్రాఫిక్ నియంత్రణను రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతా అంశంగా తీసుకుంటోందని తెలిపారు. రోడ్డు



ప్రమాదాల్లో ఎంతో మంది ప్రముఖులు కూడా తమ బిడ్డలను కోల్పోయి దుఃఖంలో మునిగిపోతున్నారని గుర్తు చేశారు. రోడ్డు సేఫ్టీపై విద్యార్థి దశలోనే అవగాహన కల్పించాల్సిన అవసరముందని చెప్పారు. మైనర్లు వాహనంతో రోడ్డుపైకి రావడం వల్లే కొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. వారికి వాహనాలను ఇవ్వకుండా తల్లిదండ్రులు పూర్తి బాధ్యత తీసుకోవాలని సూచించారు. మద్యం తాగి బండి నడిపితే కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.
రాష్ట్ర వ్యాప్తంగా కబ్జాకు గురైన చెరువులను కాపాడుతున్నామని సీఎం గుర్తు చేశారు. చెరువుల విస్తీర్ణం తగ్గిపోవడంతో చిన్న వర్షాలకే సమీప నివాసాలు మునిగిపోతున్నాయని గుర్తు చేశారు. కబ్జాకు గురైన చెరువుల పరిరక్షణకు హైడ్రాను తీసుకొచ్చామని చెప్పారు. ఇప్పుడు సైబర్ క్రైం అనేది అతి పెద్ద నేరంగా మారిందని తెలిపారు. మన తేరుకునే లోపే బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్నాయని చెప్పారు. సైబర్ క్రైంను అరికట్టేందుకు స్పెషల్ ఫోకస్ పెట్టామని తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. సమాజానికి డ్రగ్స్ అతిపెద్ద శత్రువు అని తెలిపారు. డ్రగ్స్ మహమ్మారి ప్రమాదాన్ని ముందుగానే గుర్తించి ఈగల్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. డ్రగ్స్, గంజాయి నియంత్రణలో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పోలీసులకు గుర్తింపు దక్కిందని సీఎం అభినందించారు. కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు రాజ్‌ఠాకూర్, నవీన్ యాదవ్, డీజీపీ శివధర్ రెడ్డి, ఇతర పోలీసున్నతాధికారులు హాజరయ్యారు.

# తెలంగాణ పిటిషన్‌కు విచారణ అర్హత లేదు

మొదటి తరువాయి

ఈ ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులు లేవని, బచావత్ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తన పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను సోమవారం సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తి జస్టిస్ జోరుమల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తెలంగాణా ప్రభుత్వానికి కీలక సూచనలు చేశారు. నల్లమల సాగర్ అంశంపై రిట్ పిటిషన్‌తో ముందుకు వెళ్లడం ప్రయోజనకరం కాదని స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర జల వివాదాలకు రిట్ పిటిషన్ సరైన మార్గం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ పిటిషన్‌కు విచారణ అర్హత లేదన్నారు. ఇతర ప్రత్యామ్నాయ మార్గాలతో పరిష్కారం పొందేందుకు ధర్మాసనం అనుమతినిస్తుందన్నారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు సంబంధించి తమ వాదనలు, అభ్యంతరాలను వినిపించాలంటే ఆర్టికల్ 131 కింద సివిల్ సూట్ దాఖలు చేసుకోవాలని సూచించారు. అదే సరైన న్యాయపరమైన మార్గమని అభిప్రాయపడ్డారు. గోదావరి నదీ జలాల విషయంలో మహారాష్ట్ర, కర్నాటక వాదనలు కూడా వినాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపింది. ఈ రిట్ పిటిషన్‌లో కర్నాటక, మహారాష్ట్ర వంటి ఇతర రాష్ట్రాలను చేర్చలేదని, కానీ మీరు బచావత్ ట్రిబ్యునల్ అవార్డులో ఆయా రాష్ట్రాలు కూడా వాటాదారులేనని




పేర్కొన్నారని జస్టిస్ జోరుమల్య బాగ్చి అన్నారు. ఈ అవార్డులో వాటాదారులు కేవలం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మాత్రమే కాదని, మహారాష్ట్ర, కర్నాటక కూడా ఉన్నాయని తెలిపారు. ఆ అవార్డుల ఉల్లంఘనకు సంబంధించి అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, కానీ మీరు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లో ఆయా రాష్ట్రాలను పార్టీలుగా చేర్చలేదని జస్టిస్ బాగ్చి అన్నారు. నీటి కేటాయింపుల ఉల్లంఘనలపై అన్ని రాష్ట్రాల వాదనలు వినేందుకు సివిల్ సూట్ దాఖలు చేయాలని ధర్మాసనం సూచించింది. దీంతో తమ పిటిషన్ ఉపసంహరించుకుంటామని తెలంగాణ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ అన్నారు. సివిల్ సూట్ దాఖలు చేస్తామని ధర్మాసనానికి ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ ఉపసంహరించుకోవడంతో ఈ కేసును సుప్రీంకోర్టు డిస్పోజ్ ఆఫ్ చేసినట్టు ఆయన ప్రకటించారు. అనంతరం తెలంగాణ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మాణం చేయాలనుకుంటున్న ప్రాజెక్టుపై తమ అభ్యంతరాలతో రిట్ పిటిషన్ వేశామని, గత సోమవారం కూడా విచారణ జరిగిందని అన్నారు. ఈ సోమవారం కూడా అదనంగా మరికొన్ని వాదనలను తెలంగాణ ప్రభుత్వం తరపున వినిపించామని తెలిపారు. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశమని, ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడిందని అన్నారు. వాటిని సుప్రీంకోర్టు దష్టికి తీసుకెళ్లామని, స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపామని పేర్కొన్నారు. ఏపీకి 484.5 టీఎంసీలు కేటాయించారని, కానీ అంతకంటే ఎక్కువ నీళ్లు ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతుల్లేకుండా ఏపీ ప్రభుత్వం పోలవరం-నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుతో ముందుకు వెళ్తుందని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. ముందు డిజైన్ చేసిన దానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించామని, పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించామని తెలిపారు.

# భూకబ్జాలపై ఉక్కుపాదం

మొదటి తరువాయి

ప్రభుత్వం కీలక సంస్కరణలను అమలు చేస్తోందని చెప్పారు. ప్రజలకు సౌకర్యం, పరిపాలనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అత్యాధునిక సౌకర్యాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామని అన్నారు. మొదటి విడతలో ఔటర్‌రింగ్‌రోడ్డు పరిధిలో రెండో విడతలో జిల్లా కేంద్రాల్లో, మూడో విడతలో నియోజకవర్గ కేంద్రాల్లో సమీకృత భవనాలను నిర్మిస్తామని వివరించారు. మొదటి దశలో ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి నాలుగు జిల్లాల్లోని 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను 12 క్లస్టర్లుగా విభజించి భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. ఇప్పటికే గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమి ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ (తాలిమ్) భవనంలో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణానికి సీఎం రేవంత్‌రెడ్డి



శంకుస్థాపన చేశారని చెప్పారు. ఈ భవనాలను నిర్మించే సంస్థలే ఐదేండ్లపాటు వాటిని నిర్వహించాలని కోరారు. కొత్తగా పెండ్లయి రిజిస్ట్రేషన్‌కు వచ్చే జంటలు, చిన్న పిల్లలతో వచ్చే తల్లులు, పేదలకు సకల సౌకర్యాలుంటాయని వివరించారు. రెండేండ్లుగా ఖజానాకు డబ్బు చేకూరాలనే ఆలోచన కాకుండా పేదలను దృష్టిలో ఉంచుకుని అనేక సంస్కరణలను తెచ్చామన్నారు. పేదలకు ఇచ్చిన భూములతోపాటు ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉక్కుపాదంతో అక్రమాలను అణచివేస్తామన్నారు. ఒకప్పుడు పేదలకు పంపిణీ చేసిన భూములను, అసైన్డ్ భూములను ఒకవేళ ప్రభుత్వం తీసుకోవాలనుకున్నా వారికి తగిన పరిహారం, ప్రత్యామ్నాయ స్థలం మంజూరు వంటి చర్యలు తప్పనిసరిగా ఉంటాయన్నారు. త్వరలో జరగబోయే మేడారం జాతర కోసం భారీ నిర్మాణాలతో ఆధునీకరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు, శాసన మండలి చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్‌రావు, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఈ భవన నిర్మాణాన్ని చేపడుతున్న డీఎస్ఆర్ నిర్మాణ సంస్థ అధినేత సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెంగాల్‌లో 2 నిపా వైరస్ కేసులు

**కోల్‌కతా,**




నిపా వైరస్‌గా అనుమానిస్తున్న రెండు కేసులను పశ్చిమ బెంగాల్‌లోని ఎయిమ్స్ కళ్యాణిలోగల ఐసీఎంఆర్ వైరస్ రిసెర్చ్ అండ్ డయాగ్నస్టిక్ లాబొరేటరీలో ఆదివారం గుర్తించినట్లు అధికార వర్గాలు సోమవారం వెల్లడించాయి. వేగంగా విస్తరించే, అధిక మరణాలకు దారితీసే నిపా వైరస్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పరిస్థితికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు వారు చెప్పారు. ఇందులో ఓ కేసు భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుకు సమీపంలోని నాడియా జిల్లాలోని ఘుగ్రగచ్చికి ప్రయాణించినట్లు తెలిసిందని వారు చెప్పారు. ఇతరులకు వైరస్ సోకకుండా రాష్ట్ర ప్రభుత్వానికి సాయపడేందుకు జాతీయ సంయుక్త విపత్తు నిర్వహణ బృందాన్ని బెంగాల్‌కు పంపుతున్నట్లు కేంద్రం తెలిపింది.

# గ్రోక్‌పై రెండు దేశాలు బ్యాన్

మొదటి తరువాయి

ఇటువంటి సాంకేతికత సమాజానికి తీవ్రమైన ప్రమాదాన్ని కలిగిస్తుందని ప్రభుత్వాలు విశ్వసిస్తున్నాయి. అయితే కంపెనీలు యూజర్స్ రిపోర్టింగ్ సిస్టమ్‌పై మాత్రమే దృష్టి పెట్టి, నిజమైన సమస్యకు ఎటువంటి నిర్దిష్ట పరిష్కారాలను అందించలేదని ప్రభుత్వాలు తెలిపాయి. దీంతో గ్రోక్‌ను తమ దేశంలో తాత్కాలికంగా నిషేధించినట్లు తెలిపింది.గ్రోక్ ఉపయోగించి సష్టిస్తున్న నకిలీ, అశ్లీల కంటెంట్ మహిళలు, పిల్లలకు తీవ్ర స్థాయిలో ముప్పు కలిగిస్తుందని ఇండోనేషియా కమ్యూనికేషన్స్, డిజిటల్ మంత్రి ముత్యా హాఫీద్ పేర్కొన్నారు. ఇది మానవ హక్కులు, డిజిటల్ భద్రత యొక్క తీవ్రమైన ఉల్లంఘనగా అభివర్ణించారు.

# గృహ జ్యోతి పథకం కరపత్రం విడుదల



**అమ్రాబాద్, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అమ్రాబాద్ మండల కేంద్రంలో గృహ జ్యోతి పథకం కరపత్రాలను గ్రామ సర్పంచ్ చిగుర్ల కోటయ్య విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం కింద అర్హత కలిగిన గృహాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించబడుతుంది. 200 యూనిట్లు లేదా అంతకంటే తక్కువ వినియోగించే కుటుంబాలకు సున్నా విద్యుత్ బిల్లులు లభిస్తాయి. 200 యూనిట్లకు మించి వినియోగించినట్లయితే సాధారణ టారిఫ్ ప్రకారం వసూలు చేయబడుతుంది. ఈ కార్యక్రమంలో నాయకులు ఇక్బాల్, నోముల జగన్‌తో పాటు విద్యుత్ అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్, లైన్మెన్ ఎల్ల స్వామి, లైన్ ఇన్స్పెక్టర్ సైదులు, అసిస్టెంట్ లైన్మెన్ ఆంజనేయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు పిలుపు



**పెద్దపల్లి, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సరోజ సత్యనారాయణ అన్నారు. పెద్దపల్లి మండలం మూలసాలలో గ్రామపంచాయతీ సర్పంచ్ జూపాక శ్వేత ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో వేదికను అలంకరించారు. వారు వేసిన ముగ్గులు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. విజేతలకు సర్పంచ్ శ్వేత, సరోజ సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం పట్ల వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కేశవేని అశోక్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల మౌలిక సౌకర్యాల అభివృద్ధి పనులు





**ఆరుట్ల, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
గ్రామ ప్రజల మౌలిక సౌకర్యాలకే మొదటి ప్రాధాన్యతనిస్తూ ఆరుట్ల గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ పంచాయతీ నిధులతో బస్ స్టాప్ వద్ద మరియు శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మనిపాటి శోభ కుమార్, ఉప సర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్మాణ పనులు 15 రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇతర గ్రామాల నుండి వచ్చే ప్రజలు, ఆలయంలో విశ్రాంతి తీసుకునే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, వార్డు సభ్యులు పున్నం రాము, సాతిరి సత్యం, మాడ్గుల బాలమణి–కృష్ణ, మొర్రి పద్మ–ఐలయ్య, లాలగారి మణెమ్మ, పంది శేఖర్, మానిపాటి బాను, ఎండి ఇమ్రాన్, జగన్నాథం, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు పాల్గొన్నారు.

### వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల

# వైభవంగా జరిపిస్తాం

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**కరీంనగర్, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: కరీంనగర్ మార్కెట్ రోడ్డులోని శ్రీ లక్ష్మీ, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 23 నుండి 30 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ ఏడాది ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. భక్తులు ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునేలా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు. రాజకీయాలకు అతీతంగా ఈ వేడుకలు జరుగుతున్నాయని, అన్ని ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు. గతేడాది మాదిరిగానే విరాళాలు సమర్పిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అధికారులు, వివిధ శాఖలు కలిసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా, సాంస్కృతిక కార్యక్రమాలు, వైద్య శిబిరం, శానిటేషన్ వంటి అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్రె రాజశేఖర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఆలయ చైర్మన్లు చకిలం శ్రీనివాస్, చకిలం గంగాధర్, ఏసీపీ వెంకటస్వామి, ఈవో సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు

# శరవేగంగా అభివృద్ధి పనులు





**పాలకుర్తి, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
పాలకుర్తి మండలం ఈశాల తక్కల్లపల్లి గ్రామంలో శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ ఆదేశాల మేరకు రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ గాలిపల్లి తిరుపతి అధికారులతో కలిసి పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈసారి ఆలయ అభివృద్ధికి 20 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో మునుపెన్నడూ లేని విధంగా పనులు జరుగుతున్నాయని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఆలయ అభివృద్ధి నిర్లక్ష్యం పాలైందని విమర్శలు వచ్చినప్పటికీ, ఇప్పుడు ప్రతి ఏడాది మినీ జాతర నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం ఆలయం చుట్టూ గోడలు, ఇనుప కంచెలు ఏర్పాటు చేసి భక్తుల రాకపోకలు సులభతరం చేస్తున్నారు. గద్దెల వద్ద సిమెంటు ఫ్లోరింగ్, క్యూ లైన్ల కోసం బారికేడ్లు నిర్మిస్తున్నారు. జంపన్న వాగును శుద్ధి చేసి స్నానాల కోసం పైప్ లైన్లు అమర్చుతున్నారు. దొంగతనాలను నివారించేందుకు ఆలయం వద్ద సీసీ కెమెరాలు, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులతో సంప్రదించి ఒక సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ప్రణాళిక సిద్ధం చేశారు. జాతరలోపు విద్యుత్ పనులు పూర్తి చేస్తామని ఏఈ మానాల ప్రసాద్ తెలిపారు. జాతరకు ఇంకా పదిహేను రోజుల సమయం మాత్రమే ఉండడంతో అధికారులు పనులను మరింత వేగవంతం చేస్తున్నారు.

## కోళ్ల పడకల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**మహేశ్వరం, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని కోళ్ల పడకల్ గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ స్వామిజీ విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు. ప్రవీణ్ మాట్లాడుతూ స్వామి వివేకానందుని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని, ఆయన చూపిన బాటలో నడవడమే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మిన మహనీయుడు వివేకానందుడు యువతలో ఆత్మవిశ్వాసాన్ని, దేశభక్తిని నింపారని కొనియాడారు. నేటి తరం యువత వ్యసనాలకు దూరంగా ఉండి, ఆయన ఆశయాలను పాటిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకల్లో గ్రామ ప్రముఖులు, యువజన సంఘాల సభ్యులు, నూతన పాలకవర్గం సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొని స్వామి వివేకానంద సేవలను స్మరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా సర్పంచ్ చేపంగి ప్రవీణ్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## ఎల్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ యువతకు ప్రోత్సాహం









**లోయపల్లి, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: లోయపల్లి గ్రామంలో నిర్వహించిన ఎల్.పి.ఎల్ క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా గ్రామ యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జాగృతి యువజన సంఘానికి బ్యాట్లు, టీ--షర్టులు స్పాన్సర్‌గా అందజేశారు. ఈ సందర్భంగా యువత క్రీడల్లో మరింత రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లోయపల్లి ఉపసర్పంచ్ బొడ్డుపల్లి నాగరాజుతో పాటు బీజేపీ సీనియర్ నాయకులు పాల్గొని యువతను ఉత్సాహపరిచారు.

## టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన మహేశ్వరం నియోజకవర్గ నాయకులు



**మహేశ్వరం, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ నాయకులు టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. బేగంపేట్‌లోని హోటల్ హరిత రీసెట్‌లో నూతనంగా టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా నియమితులైన ఆయన ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం కోసం రాష్ట్రంలోని జిల్లాల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్లు, నియోజకవర్గ చైర్మన్లతో కలిసి సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ సమావేశంలో మహేశ్వరం నియోజకవర్గ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్, వైస్ చైర్మన్ వత్తుల నారాయణ, ప్రధాన కార్యదర్శి కప్పటి ఆంజనేయులు, తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బొల్లపల్లి కుమార్, మహిళా అధ్యక్షురాలు అమృత, మహేశ్వరం మండల ఆర్గనైజర్ సెక్రటరీ బొల్లపాక జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వినోభా నగర్ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో నారాయణ యాగం మహా పూర్ణాహుతి -లక్ష పుష్పార్చన వైభవం







**వినోభా నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
వినోభా నగర్‌లోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకుని నారాయణ యాగం మహా పూర్ణాహుతి, లక్ష పుష్పార్చన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడ్డాయి. 27 రోజులపాటు యాగంలో పాల్గొన్న దంపతులు మహా పూర్ణాహుతిలో భాగమయ్యారు. ఈ సందర్భంగా పండితులు ధనుర్మాసం, నారాయణ యాగం విశిష్టతను భక్తులకు వివరిస్తూ, యాగం ద్వారా లభించే ఆధ్యాత్మిక ఫలితాలను వివరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల సందడితో నిండిపోయింది. పుర ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు, దాతలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. భక్తుల గానాలు, మంత్రోచ్చారణలు, పుష్పార్చనలు ఆలయ వాతావరణాన్ని మరింత పవిత్రంగా మార్చాయి. జనవరి 13న నవకలశ స్నపన, గోదా రంగనాథ స్వామి ఎదురుకోళ్ల ఉత్సవం, జనవరి 14న గోదా రంగనాథ స్వామి కల్యాణం, ఇంకా వివాహం కాని యువత కోసం వారణమాయిారం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు. ఈ పవిత్ర కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని భక్తులను నిర్వాహకులు కోరారు

# విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఆధునిక డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ సిస్టమ్



**పాలకుర్తి, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
పాలకుర్తి మండలం బసంతనగర్ సెక్షన్ పరిధిలోని పుట్నూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ కంట్రోల్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ఈ ఆధునిక సాంకేతిక వ్యవస్థ ద్వారా విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయాలు, లోడ్ సంబంధిత వివరాలు ఎప్పటికప్పుడు వరంగల్ ఎన్పీడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయానికి చేరుతాయని పెద్దపల్లి సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. ఈ సిస్టమ్ ద్వారా 11 కేవీ ఫీడర్లలో కలిగే అంతరాయాలను వేగంగా గుర్తించి తక్షణ చర్యలు చేపట్టి విద్యుత్ పునరుద్ధరణ చేయగలుగుతారు. విద్యుత్ సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండి వేగవంతంగా పని చేయడానికి ఇది తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. డిస్ట్రిబ్యూషన్ ఆటోమేషన్ కంట్రోల్ సిస్టమ్ అమలుతో వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు మెరుగైన సేవలు అందించగలుగుతామని, త్వరలోనే ఈ వ్యవస్థను అన్ని విద్యుత్ సబ్‌స్టేషన్లలో ఏర్పాటు చేయనున్నట్లు గంగాధర్ వెల్లడించారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**ఫరూఖ్‌నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఫరూఖ్‌నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో స్వామి వివేకానంద యూత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై స్వామిజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా గ్రామంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం విశేషం. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, నేటి యువత స్వామి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సన్మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. స్వామిజీ ఎప్పటికప్పుడు యువకులకు ప్రేరణనిచ్చి, వారిని సన్మార్గం వైపు నడిపించారని గుర్తుచేశారు. ఆయన పుట్టినరోజు జాతీయ యువజన దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, భారత ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన మహానుభావుడు స్వామి వివేకానంద అని అన్నారు. రక్తదానం చేయడం వల్ల ప్రమాదంలో ఉన్నవారికి ప్రాణాలు కాపాడుకోవచ్చని, ఇది అత్యంత పుణ్యకార్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార్, ఉపసర్పంచ్ ఇస్నాతి గంగాదర్, బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, ఇస్నాతి మహేందర్, చేగు సుధాకర్ అప్ప, కుడుముల బాల్ రాజ్, రంగన్న గౌడ్, దినేష్ రెడ్డి, ఇస్నాతి శ్రీనాథ్, వార్డు సభ్యులు మహేందర్, విష్ణు, అనిత, వివేకానంద యూత్ అధ్యక్షుడు ధరణిధర్, సభ్యులు నవీన్, ప్రశాంత్, రాఘవేందర్, దేవేందర్, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిప్రధాత స్వామి వివేకానంద

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
-ఆరుట్లలో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**మంచాల ,జనవరి12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని ఉన్న వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తి వివేకానందుడని ఆయన బోధనలు నేటి యువతకు ఆదర్శప్రాయమని అన్నారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ , ఆరుట్ల వార్డు మెంబర్లు ఎండి ఇమ్రాన్ , అనంగల్ల జగన్నాథం , మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం కాంగ్రెస్ , పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య , మార సురేష్ , వెదిరే రమణారెడ్డి , ఎన్నిదుల సురేష్ , అంతటి కృష్ణ , అమంచ జగన్ , నూకం మల్లేష్ , పాండాల శ్రీనివాస్ , భాస్కర్ , రైనా దాసరమోని అశోక్ , బుడిగల పరమేష్ , ఎన్నిదుల మధు , ఆర్ల బీరుమల్లేష్ , ఎండి అశ్రఫ్ , నూకం రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ఇలా.. చెత్త సేకరణ ఎలా?



**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు పురపాలికల ఆవరణలో కొన్ని నెలలుగా చెత్త సేకరణ ఆటో మరమ్మతులకు నోచుకోకుండా వృథగా ఉంటుంది. ఆమనగల్లు పట్టణ పురపాలికలో 15 వార్డులు ఉండగా, ఏడు మాత్రమే చెత్త సేకరించే ఆటోలు ఉండడం గమనార్హం. ఇందులో ఆరు మాత్రమే పనిచేస్తుండగా,ఒకటి మాత్రం మరమ్మత్తులకు ఎదురు చూస్తుంది. దీంతో నిత్యం చెత్త సేకరణకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆటోల సంఖ్య పెంచడంతోపాటు, మరమ్మతుకు వచ్చిన ఆటోను బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కేకు కట్ చేసి, బాటసారులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్ మాట్లాడుతూ.. దేశంలోని మహిళలకు ప్రియాంక గాంధీ స్ఫూర్తిదాయకం అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని మహిళలు రాజకీయాలలో రాణించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య, శంకర్ కొండ తండా సర్పంచి మండ్లి రాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, బ్లాక్ కార్యదర్శి డిగ్రీ కృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎంగలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, నాయకులు జగ్ రాం నాయక్, కండె సాయి, శేఖర్ గౌడ్, నాజర్, కుమార్ గౌడ్, శ్రీధర్ నాయక్, ఎండీ గౌస్, రహీం, రాజ్య నాయక్, హార్య నాయక్, శ్రీను నాయక్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగంచేసుకోవాలి



**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కుసుమ మాధురి పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మంగళపల్లి గ్రామపంచాయతీ నుండి జీరో బిల్లుకు ఒకటి దరఖాస్తు వచ్చినట్లు ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డిండి లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**దేవరకొండ జనవరి 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్).**
నల్లగొండ జిల్లా, డిండి మండలం లో స్వామి వివేకానంద 162జయంతిని పురస్కరించుకొని డిండి లో పండ్లు పంపిణీ చేశారు .చేసి స్వామి వివేకానంద కి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సింకారు సైదాజీ జిల్లా కౌన్సిలర్ వావిళ్ళ అంజి పట్టణ అధ్యక్షులు సాయి గౌడ్, రేనయ్య , సందీప్, శ్రీశైలం, సైదా, చింటూ, అజయ్, శివ, రజిని, సాయి జింక, శ్రీకాంత్, అనేష్, వంశీ, కృష్ణ, రాము, వంశీ, నాగోజి తదితరులు పాల్గొన్నారు.

# మీరు నాటితే..మేము నరికివేస్తాం





## -ఆమనగల్లులో హరితహారం చెట్ల తొలగింపు వివాదం

**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హరితహారం పేరుతో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెట్ల నాటకం ఇప్పుడు వివాదాస్పదమైంది. ఆమనగల్లు ప్రభుత్వ వెటర్నరీ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం కింద నాటిన మొక్కలు పెద్దవై, ప్రాణవాయువు అందిస్తున్న చెట్లుగా మారాయి.కానీ గత సోమవారం కార్యాలయ సిబ్బంది ఆ చెట్లను విద్యుత్ తీగలకు తగులుతున్నాయనే కారణంతో నరికివేయడంతో స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని సిబ్బంది వాదించినా, ప్రజలు మాత్రం "మొక్కలు నాటేటప్పుడు అధికారులకు తెలియదా? ప్రజాధనం వృథ కాకుండా ముందే ఆలోచించలేదా?" అని ప్రశ్నిస్తున్నారు.స్థానికుల అభిప్రాయం ప్రకారం, చెట్లను నాటే ప్రదేశం ఎంపికలో నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు పర్యావరణ పరిరక్షణ పేరుతో కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ, మరోవైపు పెరిగిన చెట్లను నరికివేయడం ప్రజలకు బాధ కలిగిస్తోంది.

# స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు

## -స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు.

**దేవరకొండ జనవరి 12. (నీలగిరి ఎక్స్ ప్రెస్).** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎన్ వి టి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ఒక మార్గదర్శి అని, స్వామి వివేకానంద (జననం: 1863 జనవరి 12, కలకత్తా; మరణం: 1902 జూలై 4) చిన్ననాటి పేరు నరేంద్రనాథ్ దత్తా ఆయన ప్రముఖ హిందూ సన్యాసి, ఆధ్యాత్మిక గురువు, మరియు దేశభక్తుడు, రామకృష్ణ పరమహంస శిష్యుడు, వేదాంత, యోగా




తత్వాలను పాశ్చాత్య దేశాలకు పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారు, చికాగో సర్వమత సభలో ఆయన చేసిన ప్రసంగం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చింది రామకృష్ణ మఠం మిషన్ స్థాపించారు.ప్రతి ఆత్మలో దైవత్వం ఉందని దానిని మేల్కొలపడమే జీవిత లక్ష్యమని బోధించారు. మానవసేవయే దైవసేవ అని నమ్మేవారు. భారతదేశపు గొప్ప ఆధునిక ఆలోచనాపరులలో ఒకరిగా పరిగణించబడ్డారు, ఆయన పుట్టినరోజును జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారు.

1902 జూలై 4న బెల్లూరు మఠంలో మహాసమాధి చెందారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, చంద్రశేఖర్, బొడిగ వెంకటేష్, చిన్నోడు, మోసిన్, శరత్, రమేష్, సాబేరు, సురేష్, రమేష్, రాము, రంగయ్య, మోహన్ బాబు, పుల్కేష్, సందీప్, అజయ్, భరత్ క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానందునికి ఘన నివాళి

**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** నేటి భారతీయ యువతకు స్ఫూర్తిప్రదాత, నవభారత నిర్మాణానికి దిశానిర్దేశం చేసిన స్వామి వివేకానంద జయంతిని ఆమనగల్లు పట్టణంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి మాట్లాడుతూ.. ఆయన కేవలం ఒక సన్యాసి మాత్రమే కాదు, భారతీయ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ధీశాలి.

"నీవు ఏది తలిస్తే అది అవుతావు" అని చాటిన వివేకానందుడి మాటలు నేటి యువతకు దిక్సూచి. కుల, మత వివక్షలు లేని, విద్యావంతులైన యువతతో కూడిన బలమైన భారతాన్ని ఆయన కలలుగన్నారు. స్వామి వివేకానంద ఒక వ్యక్తి కాదు ఒక మహోన్నత శక్తి. భరతమాత కన్న గర్వించదగ్గ బిడ్డ. ఆయన కేవలం 39 ఏళ్ల



వయసులోనే ప్రపంచానికి భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని చాటిచెప్పారు. 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ మత మహాసభలలో ఆయన చేసిన ప్రసంగం ఇప్పటికీ ప్రపంచం మర్చిపోలేదు. ఆ మహనీయుని ఆశయాలను స్మరించుకుంటూ, సామాజిక మార్పులో మనవంతు పాత్ర పోషిద్దాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ ఎస్ సంఘ సేవకులు, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, ఆమనగల్లు మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఆమనగల్లు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు దుర్గయ్య, గోరటి నరసింహ, శ్రీకాంత్ సింగ్ కృష్ణ యాదవ్,చెన్నకేశవులు, విజయ్ కృష్ణ, సూందూరు శేఖర్, శ్రీశైలం యాదవ్, చెక్కల లక్ష్మణ్, కేకే శ్రీనివాస్,రవిరాథోడ్,పత్యా నాయక్, నరేందర్ రాథోడ్, ముక్తాల వెంకటయ్య, జానయ్య,పాండు నాయక్, బీజేపీ పార్టీ నాయకులు, ఏబీవీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు కోసం విజ్ఞప్తి



**కరీంనగర్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఉమ్మడి కరీంనగర్, మంచిర్యాల, సిద్దిపేట జిల్లాల్లోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వైద్య చికిత్స కోసం హైదరాబాద్ వెళ్లడం కష్టంగా మారిందని, కరీంనగర్‌లోనే సిజిహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోమ్ శాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్‌ను పెన్షనర్ సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.అఖిల భారత పోస్టల్, ఆర్ఎమ్ఎస్ పెన్షనర్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మిపతి, కార్యదర్శి చంద్ర మోహన్ రావు, కోశాధికారి యేస్వాద చంద్రమౌళి, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల రామేశం తదితరులు వినతిపత్రం సమర్పించారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. వెల్నెస్ సెంటర్ ఏర్పాటుతో పోస్టల్, బీఎస్ఎన్ఎల్, ఇన్కమ్ టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్, నేషనల్ శాంపిల్ సర్వే, రేడియో, టీవీ, పాస్‌పోర్ట్ ఆఫీస్ ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్య సౌకర్యాలు చేరువ కానున్నాయి. ఉత్తర తెలంగాణలో వేలాది కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ సెంటర్ ఉపశమనం కలిగించనుంది.

# ఘనంగా వార్డ్ మెంబర్ల ఫోరం ఆధ్వర్యంలో ఎంపీడీవోకి సన్మానం



**గంగాధర జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో వార్డ్ మెంబర్ల ఫోరం అధ్యక్షుడు మేడి సుమన్ ఆధ్వర్యంలో ఎంపీడీవో రాము, ఎస్ఐ వంశీకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో గంగారెడ్డి, మహేష్, మనోహరాచారి, ప్రశాంత్, కనుకయ్య, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# మహాకవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్థంతి వేడుకలు



**జగిత్యాల ,జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** :అక్షర సూరీడు అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంగడి బజారు వద్ద ఆయన విగ్రహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ -- కళను అమ్ముకోకండి, కళను నమ్ముకోండి. బాధను తప్పించుకోవాల్సినది కాదు, రాయాల్సినది. ప్రేమ తక్కువ, ప్రజలు ఎక్కువ -- ఇదే అలిశెట్టి ప్రభాకర్ కవిత్వం. ఆయన కవిత్వం ఒక వ్యక్తి కాదు, ఒక దృక్పథం. సమాజాన్ని చూడకుండా రాయకూడదు, కవిత ప్రజలదే కావాలి అని పేర్కొన్నారు. 1993 జనవరి 12న ఆయన శరీరం ఆగిపోయినా, కవిత్వం మాత్రం ఆగలేదని, ఆయన వారసత్వం నేటికీ స్ఫూర్తినిస్తుందని శ్రావణి అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల సత్యనారాయణ, ముద్దం రాము, మరిపెల్లి సాగర్, మేడిపల్లి పుష్ప రెడ్డి, గాదాసు రాజేందర్, భోగ రాజు కుమార్, దూరిశెట్టి మమత, సింగం పద్మ, చేన్నాడి మధురిమ, మామిడాల కవిత, కడార్ల లావణ్య, పిండేరు భాను ప్రియ, నక్క జీవన్, కొక్కుల ధర్మేందర్, కుక్కల శ్రీకాంత్‌తో పాటు బీజేపీ పట్టణ, జిల్లా నాయకులు, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల సత్వరమే పరిష్కారించాలి

## - కలెక్టర్ డి. వేణు



**పెద్దపల్లి, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలనే దిశగా అధికారులకు సూచనలు చేశారు.

## ఘనంగా అలిశెట్టి ప్రభాకర్ జయంతి, వర్ధంతి వేడుకలు



**హుస్నాబాద్, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** దివంగత మహాకవి అలిశెట్టి ప్రభాకర్ 72వ జయంతి, 33వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.గ్రంథలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ -- సమాజంలోని రుగ్మతలను తన కలం ద్వారా ప్రపంచానికి తెలియజేసిన మహాకవి అలిశెట్టి ప్రభాకర్, చిత్రకారుడిగా, ఫోటోగ్రాఫర్‌గా కూడా రాణించారని, ఆయన ఆశయాలను నేటి యువతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్, ఓయూ జేఏసీ వైస్ చైర్మన్ గంపల శ్రీనివాస్, గాజుల భగవాన్, వడ్డేపల్లి వెంకటరమణ, చింతకింది శ్రీనివాస్, కొండ సతీష్, వెల్దండి లక్ష్మీపతి, వడ్డేపల్లి లక్ష్మణ్, కొండి గణపతి, కోమిటీ నారాయణ, బొడ్డు రాజ్ కుమార్, సాధుల యాదగిరి, వేముల రాజేశం, కొండ చంద్రయ్య, కోడం ప్రభాకర్, కనుకుంట్ల శ్రీనివాస్, నోముల బాలయ్య, పూదరి శ్రీనివాస్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.ఈ వేడుకలు అలిశెట్టి ప్రభాకర్ ఆశయాలను మరోసారి ప్రతిధ్వనింపజేస్తూ, ఆయన కవిత్వం సమాజానికి స్ఫూర్తి అని గుర్తు చేశాయి.

## మున్సిపల్ ఓటర్ల తుది జాబితా విడుదల



**హుస్నాబాద్ ,జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డులకు గాను ఓటర్ల తుది జాబితాను మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ విడుదల చేశారు.మొత్తం ఓటర్లు 19,227 ఉండగా, వీరిలో పురుషులు 9,348, మహిళలు 9,873, ఇతరులు 6 ఉన్నారని తెలిపారు. 20 వార్డులకు గాను 40 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ఈసారి మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డీ--83 ఉపకాల్వకు తక్షణ మరమ్మత్తులు అవసరం





**పెద్దపల్లి , జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఎస్సారెస్పీ డీ--83 ఉపకాల్వ ఆర్ఎస్‌డీ--4ను వెంటనే మరమ్మత్తులు చేపట్టి కాల్వశ్రీరాంపూర్ మండలంలోని చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దాసరి వేణుకు వినతిపత్రం అందజేశారు. జాఫర్‌ఖాన్‌పేట, పెద్దరాతిపల్లి, ఇద్దులాపూర్ గ్రామాల రైతులకు సాగునీరు అందడం లేదని, ఉపకాల్వలో పిచ్చిమొక్కలను తొలగించి రెండో విడతలోనైనా నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ రాష్ట్ర కో--కన్వీనర్ రాజేందర్‌నేతతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఓరుగల్లులో దర్శనీయ ప్రదేశాలు





పూర్వము ఓరుగల్లుగా పిలువబడే ఉమ్మడి వరంగల్ జిల్లాను కాకతీయరాజుల పరిపాలన కేంద్రంగా చేసుకోని పాలన కొనసాగించేవారు.ఇది అద్భుతమైన వాస్తు శిల్ప కళలకు ప్రసిద్ధిగాంచి,తెలుగు వైభవాన్ని నలుదిశలా వ్యాప్తిచెందించిన వారిగా కాకతీయరాజులను చెప్పుకోవచ్చు.ఆనాటి పాలకులు పెంచి పోషించిన శిల్పకళ నైపుణ్యాలు,సాంస్కృతిక ప్రాశస్త్యాలు ఈనాడు గొప్ప పర్యాటక స్థలాలుగా పరిఢవిల్లుచున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తిలేదు.

**వరంగల్ లోని శిల్ప కళా ఖండాలు.....**

**వరంగల్ కోట :**

19 కి.మీ.పరిధిలో విస్తరించి యున్న ఈ ఖిలా కాకతీయరాజు గణపతిదేవుని హయాంలో నిర్మింపబడింది.45 బురుజులతో,స్తంభాలతో,ఈ కోట అద్భుతమైనదిగా చెప్పవచ్చు.కోట మధ్యభాగంలో భూదేవి ఆలయం కలదు.కాకతీయుల సామ్రాజ్యానికి ప్రతీకగా కోట సింహద్వారం 'ఏక శిల' నెలకొని వుంది.ఈ కోట 13వ శతాబ్దపుకాలం నాటిదని చరిత్ర చెబుతుంది.

**వెయ్యిస్తంభాల గుడి :**

అత్యంత ప్రసిద్ధిగాంచిన ఈ వెయ్యిస్తంభాల గుడి వరంగల్ జిల్లాలోని హనుమకొండలో గలదు.క్రీ.శ.1163లో కాకతీయ ప్రభువైన రుద్రదేవుడికాలంలో అద్భుతమైన చాళుక్య కాకతీయ శిల్పకళా రీతులతో నిర్మించబడింది.శివ,విష్ణు,సూర్యదేవుళ్లను ఒక ఆలయప్రాంగణంలో మూడు గోపురశిఖరాలతో ఆలయాలు నిర్మించారు.అందువల్ల ఈ గుడికి త్రికూటాలయం అనే పేరు కూడా ప్రసిద్ధిగాంచినది. ఆరడుగుల ఏకశిలతో తయారైన నందీశ్వరుడు,ఆలయమంతా చక్కటి స్తంభాలతో,ముద్రలతో,ఏనుగులతో అత్యంత రమణీయంగా మలచబడి ఉన్నది.తెలంగాణ ప్రత్యేకరాష్ట్రంగా అవతరించాక ప్రత్యేకశ్రద్ధ తీసుకోని మరమ్మత్తులు చేయడం జరిగింది.

**భద్రకాళీ దేవాలయం :**

వరంగల్ లోని భద్రకాళీ ఆలయంలో భద్రకాళీమాత ఎనిమిది చేతులతో పలురకాల ఆయుధాలతో దర్శనమిస్తుంది.ఈ దేవత కూర్చున్న భంగిమ విశేషంగా కనిపిస్తుంది.భద్రకాళీ దేవీ భక్తుల కోర్కెల్ని తీర్చే దేవతని పేరుగాంచినది.

**ఖుష్ మహల్ :**

వరంగల్ కోటకు అతిసమీపంలో గల ఖుష్ మహల్ గత వైభవానికి మనసాక్షిగా సతాబ్ ఖాన్ నిర్మించబడిన అద్భుతమైన కళాఖండం.ఈ మహల్ లో అక్కడి పరిసర ప్రాంతాలలో జరిపిన త్రవ్వకాలలో బయల్పడిన అపురూపమైన విగ్రహాలు కలవు.

**కొలను పాక :**

వరంగల్ కు 50 కి.మీ.దూరంలో గల కొలనుపాక 11వ శతాబ్దంలో మతాల సంగమక్షేత్రంగా రూపొందింది.కళ్యాణి చాళుక్యుల రాజధాని,వీరశైవ యోగి రేణుకాచార్య జన్మస్థలంగా కూడా ప్రఖ్యాతిగాంచినది.పలు చక్కటి జైనదేవాలయాలను కల్గిన ఈ ప్రాంతాన్నీ జైనులు పవిత్ర పుణ్యక్షేత్రంగా భావిస్తారు.ఇక్కడ పలు తీర్ధంకరుల విగ్రహాలు 2000సంవత్సరాల క్రితంనాటి జైన దేవాలయాలు కలవు.

**రామప్ప గుడి :**

వరంగల్ కు 70 కి.మీ.దూరంలో గల పాలంపేట గ్రామంలో క్రీ .శ .1213లో కాకతీయ ప్రభువైన గణపతిదేవుడి ఆధ్వర్యంలో నిర్మితమైనదని చరిత్ర చెబుతుంది.ఈ ఆలయంలో శ్రీరామలింగేశ్వరుడు కొలువై వున్నాడు.పూర్వము కాటేశ్వర,కామేశ్వర,రుద్రేశ్వర ఆలయాలుండేవట.కానీ ప్రస్తుతం రుద్రేశ్వరుడు మాత్రమే దర్శనమిస్తాడు.ఈ ఆలయం కర్ణాటకలోని బేలూరు,హాలేబీడు దేవాలయాలను పోలి ఉంటుంది.ఈ దేవాలయంలోని స్తంభాలపై,గోడలపై,పైకప్పులపై చెక్కబడిన శిల్పాలయొక్క కళ అమోఘం.తారాకృతిలోని ఆరడుగుల వేదికపై ఈ శివుని ఆలయం నిలువెత్తుగా నిలిచి ఉండటం గమనార్హం.గుడిప్రక్కనే రామప్ప చెరువును కాకతీయరాజులు సాంప్రదాయంగా త్రవ్వించినారు.ఈ చెరువు దేవాలయానికి చక్కటి శోభను సమకూర్చుతుంది.

**పాకాల చెరువు :**

వరంగల్ కు 72 కి.మీ దూరంలో గల మానవనిర్మిత సరస్సు కొండకోనలలో 900 చ.కి.మీ. విస్తీర్ణంలో కలదు.దీనిని కాకతీయ ప్రభువు గణపతి దేవుడి ఆధ్వర్యంలో నిర్మించబడింది.ఇక్కడ అనేకరకాల పక్షులు,జంతువులు సంచరిస్తూ మహాద్భుతంగా ఉంటుంది.

**ఫాతిమా చర్చి :**

తెలంగాణ ప్రాంతంలో ఇటలీ మిషనరీలతో నిర్మించబడింది.ఈ రోమన్ కాథలిక్ చర్చి నిర్మాణం ప్రత్యేకరీతిలో ఉంటుంది.1952లో ఈ చర్చి నిర్మాణం జరిగిందని చరిత్ర చెబుతుంది.ఇక్కడ కుల,మత,వర్గాలకు అతీతంగా ప్రార్ధనలు జరుపడం విశేషం.

**పాండవుల గుహలు :**

వరంగల్ జిల్లాలోని రేగొండ మండలంలో కొన్నిగుట్టలపై ఉన్న అనేక గుహల సముదాయమునే పాండవుల గుహలని అంటారు.వీటిలో ముంగిస బండ,పంచ పాండవులు,ఎదురు పాండవులు,కుంతీదేవి గుహలు పేరొందిన గుహలు.ఈ గుహలలో ఏనుగు,కప్ప,బల్లి వంటి పురాతన వర్ణచిత్రాదులు కళ నైపుణ్యానికి నిదర్శనములు.

**పెంబర్తి :**

వరంగల్ కి 60 కి.మీ.దూరంలో గల ఈ పెంబర్తి ప్రాంతం లోహపు రేకుల కళకు ప్రసిద్ధిగాంచినది.ఈ లోహపురేకులను పురాతనకాలం నుండి దేవాలయాలకు,రథలకు అలంకరించడానికి ఉపయోగించేవారు.కానీ మధ్యలో కొంతకాలం ఈ కళకు ఆధరణలేక అంతరించిపోయింది.తరువాత నిజాంనవాబుల కాలంలో ఈ కళను ప్రభువులు బాగా ఆదరించడం వలన ఈ కళకు జీవంపోసింది.

**ముగింపు :**

వరంగల్ లోని కాకతీయుల కాలం నాటి చారిత్రాత్మక కట్టడాలు ఎన్నో శిల్ప కళ నైపుణ్యాలకు నిదర్శనాలుగా వున్నాయి.ఇలాంటి మానవనిర్మిత కళ నైపుణ్యాలను నేటి సాంకేతికయుగంలో నిర్మించడం కష్టమైనప్పటికీ మన పూర్వకాలం నాటి చారిత్రాత్మక సంపద శిథిలావస్థకు వచ్చి శిథిలమైపోకుండా కాపాడుకొని భావితరాలవారికి అందించడం అందరి భాద్యత.కావున ప్రభుత్వ,ప్రభుత్వేతర సంస్థలు మన ఆనాటి కళాసంపదను పరిరక్షించడంతో పాటు మరిన్ని పర్యాటక స్థలాలను ఏర్పాటుచేసి పర్యాటకులను ఆకర్షించే ప్రయత్నం చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.ఈ విదంగా చేయడం వలన రాష్ట్రానికి ఆదాయంతో పాటు గొప్ప గుర్తింపు లభిస్తుంది.కావున సెలవుదినాలలో విద్యార్ధులకు ఇలాంటి ప్రదేశాలను చూపించడానికి చొరవ తీసుకోవాలని ఆశిద్దాం.

**వ్యాసకర్త**

**డా.పోలం సైదులు,**
**డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ,**
**9441930361.**



## కేజీబివిఉపాధ్యాయురాలు నాగమణి కుటుంబ సభ్యులకుచెక్ పంపిణీ

### బిటి ఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి చెక్ 6,00,000 పంపిణీ.



**దేవరకొండ జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్).** ఇటీవల మరణించిన టీఎస్ యుటిఎఫ్-ఎఫ్ డబ్ల్యూ ఎస్ సభ్యురాలు పోతం నాగమణి,ఇటివల మరణించారు.సిఆర్టి కేజీబీవీ గుండ్లపల్లి లో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించే ది,నల్లగొండ జిల్లా కుటుంబ సభ్యులకు టీఎస్ యుటిఎఫ్ గుండ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో 6 లక్షల రూపాయల ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ చెక్కు 600000 లక్షల రూపాయల చెక్కు దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలూనాయక్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు.టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కా,,చావా రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కా,,యం.రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేషం, ఎఫ్ డబ్ల్యూ ఎస్ నల్లగొండ జిల్లా కన్వీనర్ గేర నర్సింహ.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ నాగమణి మేడం కి శ్రద్ధాంజలి ఘటిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఒక లక్ష రూపాయలు ప్రకటించడం జరిగింది.అలాగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ దహన సంస్కారాలకు కూడా చేయూత లేని కే.జీ.బీ.వీ. సీఆర్టీలను , పెన్షన్ లేని సీ.పీ.ఎస్. టీచర్లకు ఆసరాగా, మానవతా సాయం కోసం, ప్రత్యేక పరామర్శే ఎఫ్.డబ్ల్యూ.ఎస్...నిధి.. అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, దేవరకొండ డివిజన్ నాయకులు, గుండ్లపల్లి మండల బాధ్యులు, నాయకులు, కెజిబివి బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహం



**హుస్నాబాద్ నియోజకవర్గం, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో వాలీబాల్ మెగా టోర్నమెంట్ ప్రారంభమైంది. ప్రాథమిక పాఠశాల క్రీడా మైదానంలో జరిగిన ఈ పోటీలు జూనియర్, సీనియర్ విభాగాలుగా నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచ్ అలువాల శంకర్, వార్డు సభ్యులు ప్రారంభించిన ఈ కార్యక్రమానికి చిగురుమామిడి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మార్క రాజకుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉత్తేజపరిచారు. జూనియర్ విభాగంలో విజేతలకు 3500 రూపాయల ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ప్రకటించారు.గ్రామ సామాజిక సేవకుడు సుధగోని శ్రీనివాస్ సీనియర్ విభాగంలో గెలుపొందిన జట్లకు 5000 రూపాయల నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ కానవేని జితేందర్ రన్నర్ జట్లకు 2000 రూపాయల బహుమతి ప్రకటించారు. వార్డు సభ్యులు కొత్త మధు, కానవేని రజినీకాంత్ విజేతలకు క్రీడా సామాగ్రి, జ్ఞాపికలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ మరో మూడు రోజులు కొనసాగనుందని, జూనియర్ మరియు సీనియర్ విభాగాల్లో అందరూ ఉత్సాహంగా పాల్గొనాలని గ్రామ పంచాయతీ పాలకవర్గం సందేశం ఇచ్చింది.కార్యక్రమంలో కార్యదర్శి జ్యోతి, వార్డు సభ్యులు కోల రజిత, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కానవేని శివకుమార్, కోల సంపత్, చెప్యాల రామకృష్ణ, కొలిపాక అజయ్, బుర్ర సంపత్ కుమార్, బుర్ర రమేష్, పత్తేం రాజు, కానవేని పవన్ కళ్యాణ్, పంప్ డ్రైవర్ బండారి వెంకటేశ్వర్లు, గడ్డం రమేష్‌తో పాటు గ్రామ ప్రజలు, యువకులు, క్రీడాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా హరి హర క్షేత్రంలో శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం



**కరీంనగర్, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హరి హర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయంలో శ్రీ గోదాదేవి రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దంపతులు ఈ మహోత్సవాన్ని నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు. భగత్నగర్, గోదాంగడ్డ పరిసర ప్రాంతాల భక్తులు, ఆదర్శ యూత్ క్లబ్ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ వేడుకలో భక్తులు విశేషంగా పాల్గొని, భక్తి, సేవా కార్యక్రమాలతో కళ్యాణ మహోత్సవం మరింత వైభవంగా జరిగింది.

## శిశు మందిర్ విద్యార్థుల స్వదేశీ సంకల్ప 2కే పరుగు




**కరీంనగర్ ,జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్‌లో "స్వదేశీ సంకల్ప పరుగు" 2కే రన్ నిర్వహించారు. ఉదయం 8:45 గంటలకు పాఠశాల నుండి కమాన్ వరకు పరుగు సాగింది. అనంతరం సంక్రాంతి సంబరాలు కూడా జరిపారు.ఈ కార్యక్రమాన్ని స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ముక్కా హరీష్ బాబు, పాఠశాల సమితి అధ్యక్షుడు చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి కోల అన్నారెడ్డి, పులాల శ్యామ్ ప్రారంభించారు. హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వాడకాన్ని పెంపొందించి దేశ ఆర్థిక స్థితిని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్వదేశీ జాగరణ మంచ్ విభాగ్ కన్వీనర్ చీటీ మాధవరావు విద్యార్థులకు 'ప్రతిజ్ఞ' చేయించారు. ఎలగందుల సత్యనారాయణ భోగి మంట వెలిగించి చిన్నారులకు భోగిపళ్ళు పంచారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వివేకానంద అడుగుజాడల్లో నడవాలని, దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తణుకు మహేష్, డాక్టర్ జయపాల్, వేణుమాధవ్, పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## కరీంనగర్, హుజురాబాద్, పెద్దపల్లి ప్రాంతాల్లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు









కరీంనగర్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):జ్యోతి నగర్‌లో స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ ఘన నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ 1984లో భారత ప్రభుత్వం జనవరి 12ను జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందని, అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ నేతృత్వంలో 1985లో మొదటి వేడుక న్యూఢిల్లీలో నిర్వహించారని గుర్తుచేశారు. యువ వికాసమే దేశ ప్రగతికి మూలమని, ప్రతి మండలంలో యువ వికాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరారు. మానకొండూర్, చొప్పదండి, హుజురాబాద్:మానకొండూర్ మండలంలో మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆయన బోధనలు జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. చొప్పదండి పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. వక్తలు మాట్లాడుతూ వివేకానంద సూక్తులు నిత్యం స్ఫూర్తినిస్తాయని, సమాజం మరోసారి ఆయన ఆలోచనలతో జాగృతం కావాలని సూచించారు. హుజురాబాద్ పట్టణంలో బీజేపీ అధ్యక్షుడు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో వివేకానంద నగర్‌లో



జయంతి వేడుకలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ "లేచి నిలబడి, లక్ష్యం చేరేవరకు విశ్రాంతి వద్దు" అనే వివేకానంద సందేశం యువతకు మంత్రంలాంటిదని, ఆత్మవిశ్వాసం, శ్రమ, ధైర్యం యువత భవిష్యత్తును వెలుగొందిస్తాయని అన్నారు.హుజురాబాద్ -- వీణవంక మండలం : బేతిగల్ గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు పాల్గొని వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ "నూరు మంది యువకులను నాకు ఇవ్వండి, దేశ ముఖచిత్రాన్ని మార్చేస్తాను" అని వివేకానంద నినాదం నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రవీణ్ రావు మాట్లాడుతూ వివేకానంద జీవితం యువతరానికి వెలుగుదీపం లాంటిదని, ఆయన బోధనలు మానవాళికి మార్గదర్శకమని కొనియాడారు. కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వివేకానంద జయంతి వేడుకలు .భారతదేశ గర్వకారణుడైన మహనీయుడు స్వామి వివేకానంద జయంతిని ప్రతి సంవత్సరం జనవరి 12న జాతీయ యువజన దినోత్సవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. యువతలో ఆత్మవిశ్వాసం, శక్తి, సేవాభావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ఈ వేడుకలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, స్వయం ప్రతిపత్తి, కరీంనగర్‌లో జరిగాయి.స్వామి వివేకానంద భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన మహాత్ముడు. 1893లో అమెరికా చికాగోలో జరిగిన ప్రపంచ మతసభలో ఆయన చేసిన ప్రసంగం భారతదేశానికి విశేష గుర్తింపును తెచ్చింది. ఆయన బోధనలు స్వయంనమ్మకం, వ్యక్తిత్వ వికాసం, మానవసేవే పరమధర్మం అనే సూత్రాలపై ఆధారపడి ఉన్నాయి. 1897లో ఆయన స్థాపించిన రామకృష్ణ మిషన్ విద్య, వైద్యం, సామాజిక సేవల రంగాల్లో విశేష సేవలు అందిస్తోంది. ఈ సందర్భంగా విద్యార్థులు స్వామి వివేకానంద ప్రసిద్ధ సూక్తి లేచిరండి, మేల్కొనండి, లక్ష్యం సాధించే వరకు ఆగకండి అనే సందేశాన్ని స్మరించుకున్నారు. స్వామి వివేకానంద జీవితం, బోధనలు నేటి యువతకు స్ఫూర్తినిస్తూ, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించేందుకు దారిచూపుతున్నాయి. ఈ కార్యక్రమంలో (సి ఓ ఈ) జి. శ్రీనివాస్, (ఏ సి ఓ ఈ) కే. సతీష్ కుమార్, డి.ఆర్. బి. రజని దేవి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పట్టివేత




**కరీంనగర్ జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: పోలీసులు గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నగునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకున్నారు. నగునూరు గ్రామానికి చెందిన సూర అశోక్ ఎటువంటి అనుమతులు లేకుండా వాగు నుండి ఇసుకను ట్రాక్టర్‌లో కరీంనగర్ వైపు తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్‌ను సీజ్ చేసి కోర్టుకు పంపించారు.కరీంనగర్ రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజావాణి దరఖాస్తుల సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



**కరీంనగర్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమె ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి దరఖాస్తులు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు.మొత్తం 249 దరఖాస్తులు అందగా, వీటిలో కరీంనగర్ నగరపాలికకు 42, హౌసింగ్ శాఖకు 43 దరఖాస్తులు ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇబ్రహింపట్నం డిపో మేనేజర్ కు ఘనంగా సన్మానం



**యాచారం జనవరి ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఇబ్రహింపట్నం డిపో మేనేజర్ సుజాత ను PRG ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్త, విశ్రాంతి డ్రైవర్ ఆకుతోట జంగయ్య , కలమ్మ , మర్యాద పూర్వకంగా మాల్ బస్సు స్టాండ్ లో కలసిన శాలవతో సన్మానం చేశారు. ఈ సంధ్భంగా మాల్ నుంచి అమనగల్ , చింతపల్లి, చారకొండ , కల్వకుర్తి వివిధ గ్రామాలకు పోవు బస్సుల గురించి అడిగి తెలుసుకున్నారు. మాల్ నుంచి మేడిపల్లి – ఆమనగల్ , చింతపల్లి– చారకొండా , మాల్ నుంచి కల్వకుర్తి , మాల్ నుంచి నాగిల్ల ,శేటిపల్లి, ఆమనగల్, మరియు యాచారం కందుకూరు రూట్స్ లో ఆర్టీసీ బస్సులు నడపాలనిణవీ దృష్టికి తీసుక పోయనట్లు PRG ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్త తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల్ ఆర్టీసీ బస్సు స్టాండ్ కంట్రోలర్ణం బ్రహ్మం తదితరులు ఉన్నారు.

## యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలి

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ**




**పెద్దపల్లి, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** : పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి స్థానిక అయ్యప్ప దేవాలయం వరకు యువజన మరియు క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో చీఫ్ మినిస్టర్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ మాట్లాడుతూ యువత క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని, కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను విస్తృతంగా ప్రోత్సహిస్తుందని అన్నారు. గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు రెండో ఎడిషన్ చీఫ్ మినిస్టర్ కప్ 2025 ద్వారా టార్చ్ ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత క్రీడల్లో ముందుకు రావడం ద్వారా తెలంగాణ రాష్ట్రం పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలనే సంకల్పం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, యువత, క్రీడా సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్ట్రా సౌండ్ కేంద్రాల తనిఖీ




**కరీంనగర్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ, పిఓఎం హెచ్‌ఎన్ డాక్టర్ సనా జవేరియా, వైద్య సిబ్బంది బృందంతో కలిసి కరీంనగర్ పట్టణంలోని పలు అల్ట్రా సౌండ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా రిజిస్టర్లు, పేషెంట్ అనుమతి పత్రాలు, కేస్ రికార్డులు, సంబంధిత డాక్యుమెంట్లు, ఫామ్ (ఎఫ్) పత్రాలను పరిశీలించారు. గర్భస్థపూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం 1994 మరియు నిబంధనలు 1996 మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అలాగే గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు, ఇతర నిపుణుల ఒరిజినల్ సర్టిఫికెట్లు, హాస్పిటల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను కూడా వెరిఫై చేశారు. ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సనా జవేరియా, సయ్యద్ సాబీర్, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**కరీంనగర్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
:తెలంగాణ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్ మరియు హుజురాబాద్ తాలూకా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, జిల్లా కార్యదర్శి వి. శంకరయ్య ఆధ్వర్యం వహించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఐఏఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, జేఏసీ కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు, జేఏసీ చైర్మన్ ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఎన్జీవోల జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సర్దార్ హర్వీందర్ సింగ్, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, పట్టణ అధ్యక్షుడు మర్రి శ్రీనివాస్, కార్యదర్శి దురిశెట్టి కొమురయ్య, హుజురాబాద్ తాలూకా అధ్యక్షులు గుండబోయిన రమేష్, కార్యదర్శి నల్ల శరత్, మాజీ రాష్ట్ర కార్యదర్శి మేకల నరసయ్య, మాజీ జిల్లా కార్యదర్శి సిర కొమురయ్య, సహ అధ్యక్షులు రాజలింగం, కోశాధికారి మహబూబ్, ఉపాధ్యక్షులు కమల్ ఖాన్, నాయకులు రవీందర్, పద్మావతి, మధు, రాకేష్, సుగుణ, ఆశిష్, ఎండి బెగ్, శంకరయ్య, అనిత, మంజుల, ముజీబ్ అహ్మద్ ఖాన్, సదానందం, దేవేందర్, అరుణ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**జగిత్యాల జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జగిత్యాల జిల్లా సమీకృత కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ వార్డ్ విభజన, ఓటర్ డి-లిమిటేషన్, సరిహద్దుల విషయంలో శాస్త్రీయంగా రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేసి రాజకీయాలకు తావు లేకుండా చూడాలని ఆమె కోరారు. జగిత్యాల మున్సిపల్‌లో ఏర్పాటు చేసిన 50 వార్డుల సరిహద్దుల ప్రకారం ఓటర్లను అదే వార్డులో చేర్చాలని, ఇంటి నెంబర్ల ఆధారంగా మరో వార్డుకు మార్చడం అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి, ముద్దం రాము, దూరిశెట్టి మమత, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, సింగం పద్మ, కదార్ల లావణ్య, పిండేరు భానుప్రియ, సోమ లక్ష్మి, గదాసు రాజేందర్, కొక్కుల ధర్మేందర్, కొప్పు భాస్కర్, కుక్కల శ్రీకాంత్, నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ జిల్లా కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి. జగిత్యాల జిల్లా బీజేపీ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఆయన ఫోటోకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ భారతీయుల గొప్పతనాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఆధ్యాత్మిక గురువు వివేకానందుడు యువతకు స్ఫూర్తిదాయకమని, వ్యక్తిత్వ నిర్మాణం, నైతిక సమగ్రత, బలమైన ఆత్మవిశ్వాసం యువత అభివృద్ధికి అవసరమని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, జిల్లా ప్రధాన కార్యదర్శి నలవాల తిరుపతి, కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శి సాంబరి కళావతి, సీనియర్ నాయకులు రాగిల్లా సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సిరికొండ రాజన్న, రాపర్తి రాజు, ఇట్యాల రాము, మరిపెల్లి సాగర్, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, దుబ్బెట్టి మమత, సింగం పద్మ, మామిడాల రాజగోపాల్, చిట్యాల రమేష్, దురిశెట్టి రమణ తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల రాజేందర్ రావుకు ఘన స్వాగతం సిద్ధం



**కరీంనగర్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్‌లో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులు రాజేందర్ రావును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాజేందర్ రావు కూడా మంత్రులను శాలువాలతో సన్మానించారు. మంత్రులు మాట్లాడుతూ కరీంనగర్ కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, వార్డు వార్డునా పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. నగర సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతం కోసం అధికారులతో సమన్వయం కొనసాగించాలని సూచించారు. రాజేందర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, నాయకులందరితో కలిసి సమిష్టిగా విజయానికి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, అధిష్టానం పెద్దలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నేతల సహకారంతో కాంగ్రెస్ పార్టీ అంటే కరీంనగర్ గుర్తుకు వచ్చేలా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మంగళవారం మొట్టమొదటిసారిగా కరీంనగర్‌కు రానున్నారు. అలుగునూరు చౌరస్తాలో ఉదయం 11 గంటలకు ఘన స్వాగతం పలకనున్నారు. అనంతరం మోటార్ సైకిళ్లు, కార్లు, ఇతర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. ర్యాలీ అలుగునూరు చౌరస్తా నుంచి గీత భవన్ చౌరస్తా మీదుగా డిసిసి కార్యాలయం వరకు కొనసాగుతుంది. గీత భవన్ వద్ద ప్రత్యేక స్వాగత కార్యక్రమం ఉంటుంది. మధ్యాహ్నం 1 గంటకు డిసిసి కార్యాలయంలో రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, అభిమానులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

## దళిత హక్కుల అమలుపై అఖిల సంఘాల ఐక్యవేదిక ఆందోళన




**పెద్దపల్లి, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
జిల్లాలో మహిళా చట్టాలు, మానవ హక్కుల చట్టాలు, ఎస్సీ--ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాలు, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు సరిగా అమలు కావడం లేదని అఖిల సంఘాల ఐక్యవేదిక నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వారు ఈ అంశాలను ప్రస్తావించి పలు తీర్మానాలను ఆమోదించారు. ఇండియా అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, రాష్ట్ర నాయకులు మైన్ రాజేశం, సింగరేణి నాయకులు పులి మోహన్ మాట్లాడుతూ -- బాధితులకు న్యాయం జరగకపోగా వారిపైనే కేసులు పెడుతూ మరింత అన్యాయం జరుగుతోందని పేర్కొన్నారు. నాయకులు జిల్లా యంత్రాంగం, పాలకులను ఉద్దేశించి దళిత హక్కుల అమలుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయం జరగనియెడల ఎస్సీ, ఎస్టీ వర్గాలందరూ ఏకమై దశలవారీగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. త్వరలో 5 వేల మందితో కలెక్టరేట్ ముట్టడి సహా నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో డీఎస్పీ నాయకులు కనకం గణేష్, ఎస్సీ ఎస్టీ నాయకులు దుర్గం నరసయ్య, ఆల్ ఎంప్లాయిస్ నాయకులు బచ్చలి రాజయ్య, మాజీ విజిలెన్స్ సభ్యులు కొంకటి లింగమూర్తి, మహిళా నాయకురాలు భవాని, రామిళ్ల శారద తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిపించాలి

**- ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్, జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు చొప్పదండి, హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఘన విజయం వైపు నడిపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ చింతకుంటలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ -- గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 45 ఏళ్లలో జరగని అభివృద్ధి కరీంనగర్, జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండిలో జరిగిందని, అభివృద్ధి పనులే తమ ఎన్నికల ఆయుధమని పేర్కొన్నారు. ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్‌కే ఉందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి చెప్పుకోదగిన అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఈ నెల 19న కరీంనగర్‌లో జరగనున్న సర్పంచుల సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని, పార్టీ కార్యాచరణపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా మరోసారి నిరూపించాలని అన్నారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల స్థానిక ఎన్నికల్లో ఊహించిన దానికంటే మెరుగైన ఫలితాలు వచ్చాయని, అదే జోరు మున్సిపల్ ఎన్నికల్లో కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్, వి. సతీష్ కుమార్, సుంకే రవి శంకర్, మాజీ ఎమ్మెల్సీ నరదాసు లక్ష్మణ్ రావు, జిల్లా అధ్యక్షులు జి.వి. రామకృష్ణ రావు, మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, పొన్నం అనిల్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దపల్లిలో బీజేపీ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం



**పెద్దపల్లి ,జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
:రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కమలం జెండా ఎగరేయడమే లక్ష్యమని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ నాగపురి రాజమౌళి గౌడ్, జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగపురి రాజమౌళి గౌడ్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటర్ల విశ్వాసం పొందాలని సూచించారు. దేశం కోసం ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేత నిర్ణయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రణాళికాబద్ధంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తే విజయం తథ్యమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొమల్ల మహేష్, ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్, సౌదరి మహేందర్, కాసగోని నిర్మల, నల్ల మనోహర్ రెడ్డి, శివంగారి సతీష్, బెజ్జంకి దిలీప్, జీవన్ ప్రకాష్ రెడ్డి, మంతెన కృష్ణతో పాటు పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ కార్యకర్తలు, ఆశావాహులు పాల్గొన్నారు.

## మానేరు డ్యాం నుండి మైలారం గ్రామానికి బోటు సౌకర్యం



**కరీంనగర్ జనవరి 13 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం నుండి గన్నేరువరం మండలం మైలారం గ్రామానికి భక్తుల సౌకర్యార్థం బోటు సౌకర్యాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సోమవారం ప్రారంభించారు. ఈనెల 16 నుండి 18 వరకు శ్రీ భ్రమరాంబ సమేత స్వయంభు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు, మహా రుద్ర యాగం జరగనున్న నేపథ్యంలో అనేకమంది భక్తులు మైలారం చేరుకోనున్నారని ఆయన తెలిపారు. రోడ్డు మార్గం ద్వారా 45 నిమిషాలు పడుతుండగా, బోటు ద్వారా కేవలం 20 నిమిషాల్లో చేరుకోవచ్చని వివరించారు. టూరిజం శాఖ అనుమతులతో ఈ బోటు మూడు రోజులపాటు నడుస్తుందని చెప్పారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మామిడాల నాగసాయి శర్మ మాట్లాడుతూ -- 16న గోపూజ, గురువందనం, గణపతి పూజ, 17న ఊరేగింపు, 18న కళ్యాణ మహోత్సవం, అగ్ని గుండాల కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, ఆలయ కమిటీ చైర్మన్ వరాల పరశురాములు, మాజీ సర్పంచ్ జక్కనపల్లి సత్తయ్యతో పాటు పలువురు నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, టూరిజం శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలకు బీసీ మహనీయుల పేర్లు పెట్టాలని డిమాండ్



**పెద్దపల్లి జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
: రాష్ట్రంలో జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం బీసీ మహనీయుల పేర్లను జిల్లాలకు పెట్టాలని పెద్దపల్లి బీసీ జేఏసీ వైస్ చైర్మన్ కొండి సతీష్ డిమాండ్ చేశారు. ఓ పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ -- గత ప్రభుత్వం అశాస్త్రీయంగా చేసిన జిల్లాలను సరిదిద్ది పునర్వ్యవస్థీకరించాల్సిన అవసరం ఉందని, ప్రస్తుత ప్రభుత్వం ఈ దిశగా ముందుకు రావడం శుభపరిణామమని పేర్కొన్నారు. జిల్లాలకు కేవలం అగ్రకుల నేతల పేర్లు పెట్టి చేతులు దులుపుకోవద్దని, బీసీల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుల పేర్లను పెట్టాలని సూచించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వంటి నేతల పేర్లు పెట్టకపోతే బీసీలందరిని ఏకతాటి పైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని హెచ్చరించారు.

## తెలంగాణ ఉద్యమకారుల సమావేశం

**అమరాబాద్ జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
అచ్చంపేట టీఎన్జీవో భవన్‌లో టీజేఏసీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సమస్యలను చర్చించారు. అధ్యక్షత వహించిన శ్రీనివాస్ మాట్లాడుతూ -- ఉద్యమకారులు ఎన్నో త్యాగాలు చేసి తెలంగాణ సాధించినప్పటికీ, గత ప్రభుత్వాలు వారిని పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో ఉద్యమకారులకు 250 గజాల స్థలం, ఇల్లు, నెలకు ?25,000 పెన్షన్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చినప్పటికీ, రెండు సంవత్సరాలు గడిచినా అమలు కాలేదని విమర్శించారు. నిజమైన ఉద్యమకారులను గుర్తించేందుకు జ్యూడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని, లేకపోతే నకిలీ ఉద్యమకారులు



లాభపడతారని హెచ్చరించారు. అదేవిధంగా ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అచ్చంపేట జేఏసీ చైర్మన్ కాశన్న యాదవ్, పెద్దలు నాసరయ్య, రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఐదు మండలాలకు ఇన్చార్జిలను నియమించారు. ఇందులో భాగంగా అచ్చంపేట మండల ఇన్చార్జిగా మహబూబ్ అలీ నియమితులయ్యారు. ఉద్యమంలో పాల్గొన్న ఆధారాలు -- పేపర్ కటింగ్స్, ఫోటోలు, కేసులు లేదా ఇతర సాక్ష్యాలు -- ఆయనకు అందజేయాలని కోరారు. ఆధారాలు లేని వారు జేఏసీ నెలవారీ సమావేశాలకు హాజరై పెద్దల సమక్షంలో వివరాలు చెప్పి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు, జేఏసీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి వనితా వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్ ,జనవరి 11 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వాసవి వనితా వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో భగత్‌నగర్ పెద్దమ్మ దేవాలయం ఆవరణలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. మొదట వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం వాసవి మాత జీవిత చరిత్ర పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఇసి అధికారి జంధ్యం మాధవి దంపతులు, ఐపీసీ పబ్బ అరుణ, రీజినల్ చైర్‌పర్సన్ సూర గీతా, రీజియన్ కార్యదర్శి మాడిశెట్టి ఉమాదేవి, జోనల్ చైర్‌పర్సన్ భారతీ విశిష్ఠ అతిథులుగా హాజరై ముగ్గుల పోటీలకు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. దాదాపు 20 మంది పాల్గొని చక్కని సంక్రాంతి ముగ్గులు వేశారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేసి, ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. పతంగుల ఎగురవేత, చిన్నపిల్లలకు భోగి పండ్లు పంచడం, భోగి మంటల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సేవా కార్యక్రమంలో భాగంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అదనంగా వాసవి వనితా వాగ్దేవి పేరుతో బ్యాడ్జిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు గంప హరిణి, కోలేటి విశాల, ట్రెజరర్ సమత, పూర్వ అధ్యక్షులు రూప శ్రీ, కార్యదర్శి వొజ్జల రాజమణి మరియు ఇతర సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

**అచ్చంపేట, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ అచ్చంపేట శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో స్వామి వివేకానంద జయంతి



వేడుకలు ఘనంగా జరిగాయి. స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మొక్తాల శంతన్ మాట్లాడుతూ -- స్వామి వివేకానంద 1863 జనవరి 12న జన్మించి చిన్న వయసులోనే ఆధ్యాత్మికతకు అలవాటు పడి శ్రీ రామకృష్ణ పరమహంస శిష్యుడిగా సన్యాసం స్వీకరించారని, భారతీయ సంస్కృతిని ప్రపంచానికి పరిచయం చేశారని గుర్తుచేశారు. చికాగో సమావేశంలో ఆయన చేసిన ఉపన్యాసం ప్రపంచ దేశాలను ఆకట్టుకుని భారతీయ సంస్కృతిని గౌరవించేలా చేసిందని తెలిపారు. ఈ దేశాన్ని మార్చేది, ఈ సమాజాన్ని నడిపేది యువతే అని వివేకానంద చెప్పిన మాటలు నేటికీ స్ఫూర్తిదాయకమని శంతన్ అన్నారు. విద్యార్థి అంటే పుస్తకంతో పరిమితం కాకుండా దేశ భవిష్యత్తును మోసే యోధుడని వివేకానంద చెప్పిన సందేశాన్ని గుర్తుచేశారు. నేటి పరిస్థితుల్లో విద్య వ్యాపారమైపోవడం, యువతను దారి తప్పించే శక్తులు పెరగడం, జాతీయ భావనను కించపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇలాంటి సమయంలో వివేకానంద భావజాలంతో దేశభక్తి కలిగిన విద్యార్థి సంఘం ఏబీవీపీ మాత్రమే విద్యార్థుల సమస్యలపై పోరాడుతోందని అన్నారు. “ఇనుప కండరాలు, ఉక్కు నరాలు, వజ్ర సంకల్పం కలిగిన వంద మంది యువకులు ఉంటే ప్రపంచాన్ని మార్చేస్తాను” అన్న వివేకానంద మాటలను మనమంతా స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు నిరంజన్, అనిల్, సాయికిరణ్, వంశీ, మనిచరణ్, మహేష్‌తో పాటు అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**అమ్రాబాద్ జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట నియోజకవర్గంలోని చారకొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, వయనాడ్ ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ -- ప్రజా శ్రేయస్సు కోసం ప్రియాంక గాంధీ పడుతున్న తపన, దేశ సమగ్రత కోసం ఆమె తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, ఆనందంగా వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ప్రియాంక గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## మైనారిటీ కమ్యూనిటీ హాల్‌కు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అమ్రాబాద్ జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
అచ్చంపేట పట్టణ కేంద్రంలో ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం 2 కోట్ల రూపాయలతో నిర్మించనున్న మైనారిటీ కమ్యూనిటీ హాల్‌కు సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి పాల్గొన్నారు. మస్జిద్ కమిటీ, ముస్లిం సంఘాల పెద్దలు ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవిని శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ -- ఎన్నికల ముందు ముస్లింలకు అండగా ఉంటానని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నానని, మస్జిద్‌లు, దర్గాలు, ఈద్గాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. అచ్చంపేట నియోజకవర్గంలో దర్గాల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తానని, మస్జిద్ నిర్మాణ పనులు పెండింగ్ లేకుండా పూర్తి చేయించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ముస్లింల సంక్షేమం, అభివృద్ధి కోసం అనేక పథకాలతో ముందుకు సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు, మత పెద్దలు ఎమ్మెల్యే చేస్తున్న కృషిని అభినందిస్తూ, ముస్లింల అభివృద్ధి పనులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. అధ్యక్షులు సిద్ధిక్, దర్గా కమిటీ చైర్మన్ రఫీ, ఖాదర్, మైనారిటీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**బోడుప్పల్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
గ్రేటర్ హైదరాబాద్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఈరోజు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ స్వామిజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారని, ఆయన బోధనలు యువతకు మార్గదర్శకమని, దేశాభివృద్ధి కోసం ఆయన చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. స్వామిజీ ఆశయాలు నేటి యువతకు శాశ్వత స్ఫూర్తి అని ఆయన పేర్కొన్నారు. వేడుకల్లో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గీత కార్మికుడి కుటుంబానికి కుట్టుమిషన్ పంపిణి

### కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు




**వర్ధన్నపేట, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారి ఆధ్వర్యంలో గీత కార్మికుడి కుటుంబానికి కుట్టు మిషన్ అందజేశారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ముత్యం యాకాంబ్రం కులవృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో తాడిచెట్టు పైనుంచి పడి తీవ్ర గాయాలయ్యాయి. జిల్లా కార్యదర్శి మెరుగు స్వామి ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యులు శ్రీనివాస్,గణేష్ వెంటనే స్పందించి కానా అసోసియేషన్ ద్వారా బాధిత కుటుంబానికి 20వేల విలువచేసే కుట్టు మిషన్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షులు జనగాం యాకయ్య, మండల కార్యదర్శి సట్ల సూరయ్య తదితరులు ఉన్నారు.

# తపస్ రాష్ట్ర కార్యదర్శిగా అమరేందర్ రెడ్డి



**వనపర్తి,జనవరి 12( నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తపస్ రాష్ట్ర కార్యదర్శిగా అమరేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, తపస్ వనపర్తి జిల్లా శాఖ తరఫున జిల్లా అధ్యక్షులు కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శశివర్ధన్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, రాష్ట్ర సంఘటనా మంత్రి హనుమంతరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

# వీధి దీపాలు ఏర్పాటు



**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మండలంలోని మేడిగడ్డ గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సర్పంచి రాజేశ్వరి ,ఉపసర్పంచి విజయ్ రాథోడ్ అన్నారు. సోమవారం మేడిగడ్డ గ్రామంలో నూతన విద్యుతు దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విధి దీపాలు మరమ్మతులకు గురవడంతో గ్రామ పంచాయతీ లో ప్రజలు రాత్రి సమయంలో వెలుతురు ఉండేందుకు, మేడి గడ్డ గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ముందు జాగ్రత్తగా మరమ్మతులకు గురైన స్థానంలో సోమవారం నూతన విధి దీపాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగన్,వార్డు మెంబర్లు మల్లేష్,దేవేందర్,తావుర్య సీతారాం,కవిత మణిపాల్,భారతి మణిపాల్,నాయకులు భాస్కర్,సురేష్,రాజ్ కుమార్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ని కలిసిన ఆచారి



**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నారాయణ రెడ్డి ని కలవడం జరిగింది. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో సాకిబండ తండాలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న గ్రీన్ ఫీల్డ్ రోడ్డు లో భూములు కోల్పోతున్న రైతులు కలెక్టర్ ను కలిసి తమ గోడును వెల్లబోసుకున్నారు. ఎకరాకు కోటి పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఫ్యూచర్ సిటీలో 500 గజాల స్థలం ఇవ్వాలని కలెక్టర్ అభ్యసించారు. కార్యక్రమంలో పాండు నాయక్, పత్య నాయక్ బాలు, రవి రాథోడ్, రాజేందర్,
జైపాల్, మణిపాల్,రమేష్,శివరాం, గణేష్, ఇంద్రారెడ్డి,లక్ష్మా రెడ్డి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద 163వ జయంతి: శ్రీనివాస్ గుప్త నివాళులు



**రాజేంద్రనగర్ , జనవరి 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
స్వామి వివేకానంద స్వరం శతాబ్దం దాటిన నేటికి ఆ మాటలు యువకుల హృదయంలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయని GHMC,EX వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు. బాబుల్ రెడ్డి నగర్ లో GHMC,EX వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ...స్వామి వివేకానంద తన బోధనలతో భారతదేశ ఔన్నత్యాన్ని విశ్వవ్యాప్తం చేశారని, నేటి యువతకు ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో బుసం కాళిదాస్., చేడం వెంకట్ రమణ గుప్తా , పల్లపు జగన్ , సురేష్ , సోమ సందీప్, వలకొండా విజయ్ కుమార్ గుప్తా, శ్రీరామ్ జంగీర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

# నర్సరీ పనుల పరిశీలన



**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు మండల పరిధి లోని సీతరామ్ నగర్ తండా లో నర్సరీ పనులు సర్పంచి సరిత తో కలిసి ఎంపీడీవో కుసుమ మాధూరి పరిశీలించారు. వారు మాట్లాడుతూ...
నర్సరీలో మొక్కలు నాటి, గ్రామపంచాయతీని అభివృద్ధి బాటలో నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనిల్ కుమార్, లక్ష్మణ్, లక్ష్మి, కావేరి, రోజా ఫీల్డ్ అసిస్టెంట్ జైపాల్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామి వివేకానంద 163వ జయంతి ఘనంగా



**వనపర్తి జనవరి 12( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
శ్రీ స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రణాళిక సంఘం అధ్యక్షులు చిన్నారెడ్డి, సబిరెడ్డి వెంకట్రెడ్డి హాజరైనారు. హెడ్మాస్టర్ సంఘం అధ్యక్షులు శ్రీ జి. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బాణం విష్ణు, హెడ్మాస్టర్స్ వరలక్ష్మి , మల్లికార్జున్, సురేష్ బాబు, అలాగే ఎంఈఓలు శ్రీ మద్దిలేటి, జయశంకర్ , జయరాములు పాల్గొని స్వామీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వందనాలు సమర్పించారు. స్వామి వివేకానంద బోధనలు యువతకు స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు.

# ప్రజల ఆర్జీలను వేగంగా పరిక్షకరించాలి

### -జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి జనవరి 12( నీలగిరి ఎక్స్ ప్రెస్ ):**
ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 22 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.
కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిని సద్వినియోగంచేసుకోవాలి



**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
ఆమనగల్లు పట్టణంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కుసుమ మాధురి పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి మంగళపల్లి గ్రామపంచాయతీ నుండి జీరో బిల్లుకు ఒకటి దరఖాస్తు వచ్చినట్లు ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారానికి ఫిర్యాదులను ఆయా శాఖల అధికారులకు పంపించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిని జిల్లాగా ప్రకటిస్తే పోటీ చేయబోం

**ఆమనగల్లు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
కల్వకుర్తిని జిల్లా కేంద్రంగా ప్రకటిస్తే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేయదని ఆ పార్టీ రాష్ట్ర నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి వెల్లడించారు. సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకుంటే కల్వకుర్తి, ఆమనగల్లు మున్సిపాలిటీల్లో అభ్యర్థులను నిలబెట్టబోమని ప్రకటించారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాము ఈ త్యాగానికి సిద్ధమన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవాలకు క్రమం తప్పకుండా టీకాలు వేయించాలి : సర్పంచ్ రెంటాల కృష్ణ



**కురవి , జనవరి 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్)**

జీవాలకు క్రమం తప్పకుండా టీకాలు నట్టల మందు త్రాపించడం వలన జీవాలు రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటాయని కావున జీవాల పెంపకం దారులు అందరూ ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న టీకాలు మరియు నట్టల మందును వాడుకొని ప్రయోజనం పొందవచ్చని నల్లెల్ల గ్రామ సర్పంచ్ రెంటాల కృష్ణ ఉప సర్పంచ్ నిమ్మలగంటి కృష్ణమూర్తి అన్నారు. గ్రామంలోని గోర్రెల పెంపకం దారుల ఇంటి వద్ద టీకాల కార్యక్రమం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంబటి కరుణాకర్,తోట రాములు, యాదవ కులస్తులు ఎడ్ల.బిక్షం, కట్టబోయిన.ఐలయ్య,సారక.మల్లయ్య,పశు వైద్య సిబ్బంది జేవివో ఏ రేవతి, పశుమిత్ర శారద తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి తహశీల్దార్ కి ఎస్సీ రిజర్వేషన్ పెంపు పై వినతి



**కల్వకుర్తి, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కల్వకుర్తి తహశీల్దార్ కార్యాలయంలో డా. బి.ఆర్. అంబేద్కర్ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వేషన్ కోటాను 25 శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం విజయ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ పెంపు బిల్లును ఆమోదించి పార్లమెంట్‌కు పంపి చట్టబద్ధత కల్పించాలని కోరారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 25 శాతం ఉన్నప్పటికీ కేవలం 15 శాతం రిజర్వేషన్ మాత్రమే అమలవుతోందని, పెరిగిన జనాభా ప్రకారం రిజర్వేషన్‌ను 25 శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సహకార సంస్థలైన పిఎసిఎస్, డిసిసిబి, టెస్కాబ్ లలో చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు లేకపోవడం వల్ల ఎస్సీ నాయకులు ఆ పదవుల్లోకి ప్రవేశించలేకపోతున్నారని, కనీసం డైరెక్టర్లతో పాటు చైర్మన్, ఉప చైర్మన్ పదవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఎంపిటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్, గ్రేటర్ హైదరాబాద్ వంటి ఎన్నికలు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్ శాతం పెంపు అమలు చేసిన తర్వాతే విడుదల చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టకుండా 100 శాతం ఖర్చు చేయాలని, ప్రైవేటు రంగాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని, విద్యా హక్కు చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీపై జరుగుతున్న దాడులకు తగిన రక్షణ కల్పించాలని గడ్డం విజయ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎత్తపు చంద్ర స్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి శివశంకర్, జిల్లా నాయకులు తోటపల్లి ఆంజనేయులు, ప్రచార కార్యదర్శి దార్ల కాశన్న, నరేందర్, పరశురాముడు, అర్జున్, భారత్, అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో చైనా మాంజా పై అటవీ శాఖ ప్రత్యేక డ్రైవ్



**షాద్‌నగర్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్, ఆమనగల్, కేశంపేట సెక్షన్లలో చైనా మాంజా విక్రయాలు, నిల్వలు, వాడకంపై అటవీ శాఖ అధికారులు ప్రత్యేకంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పర్యావరణానికి, పక్షులకు, వన్యజీవులకు, మనుషుల ప్రాణాలకు హానికరమైన ఈ నిషేధిత మాంజా కారణంగా ఇటీవల ద్విచక్ర వాహనదారులు, పక్షులు, జంతువులు గాయాలపాలైన అనేక సంఘటనలు చోటు చేసుకోవడంతో అధికారులు కఠిన చర్యలకు దిగారు.ఈ నేపథ్యంలో షాపులను తనిఖీ చేస్తూ నిషేధిత మాంజాను అమ్మే వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. చైనా మాంజా కొనుగోలు, విక్రయాలను గుర్తించి వన్యప్రాణి చట్టం కింద చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు సాధారణ గాలి పటాలలో కాటన్ మాంజా మాత్రమే ఉపయోగించాలని సూచించారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో అటవీ శాఖ అధికారులు జగన్ మోహన్ డి.ఆర్.ఓ, ఆమనగల్ జి. రవీందర్ ఎఫ్.ఎస్.ఓ, షాద్‌నగర్ యమ్.ఏ. అజీజ్ ఎఫ్.బి.ఓ, కేశంపేట ఎం. వినోద్ కుమార్ ఎఫ్.బి.ఓ, కె. రవీందర్ రెడ్డి ఎఫ్.బి.ఓ, రాఘవేందర్ ఎఫ్.బి.ఓ తదితరులు పాల్గొన్నారు. అధికారులు ప్రజలకు చైనా మాంజా నిషేధించబడిందని స్పష్టంగా తెలియజేశారు.

# వైద్యానికి సులువైన ధరలో జనరిక్ ఔషధాలు

**-షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకరు**
**-షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జీవన్ ధార మెడికల్ షాపు ప్రారంభోత్సవం**



**షాద్ నగర్ , జనవరి 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

వైద్య ఖర్చులు తడిసి మోపెడు అవుతున్న తరుణంలో పేద మధ్య తరగతి సామాన్య కుటుంబాలకు చికిత్స ఖర్చులు తలకు మించిన భారంగా మారుతున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో జనరిక్ ఔషధాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. సోమవారం షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వాహకులు జ్ఞాన ప్రసూన, పొగాకు శైలజ సారథ్యంలో జీవన్ ధార జనరిక్ మందుల షాపును స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విజయలక్ష్మి, ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి కార్యనిర్వహణాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, జనరల్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్ తదితర ప్రముఖులు నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియాతో మాట్లాడుతూ.. జనరిక్‌లో ఔషధాలు కేవలం రూ.20శాతం నుండి 80 శాతం తక్కువకే మందులు లభ్యమవుతున్నాయనీ పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుతం రోగుల చికిత్సకు అయ్యే వ్యయంలో 40-50% వరకు

ఇప్పుడున్న రోజుల్లో మన కుటుంబంలో ఎవరికైనా తీవ్రమైన అనారోగ్యం వస్తే మందులకు అధికంగా డబ్బు ఖర్చు చేయాల్సివస్తుందనీ, దీనిని నివారించే ఉద్దేశంతోనే తక్కువ ధరకు లభ్యమయ్యే జెనరిక్ ఔషధాలపై ప్రభుత్వం అవగాహన కల్పిస్తోందన్నారు. ఇవి బ్రాండెడ్ ఔషధాల కన్నా తక్కువ ధరకు లభ్యమవుతాయనీ బాగా పనిచేస్తాయని ఇలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని తెలిపారు. ఈ సందర్భంగా మెడికల్ షాప్ నిర్వాహకురాలు జ్ఞాన ప్రసూన పొగాకు శైలజాలను ఎమ్మెల్యే అభినందించారు. అదేవిధంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను మెడికల్ నిర్వాహకులు శాలువాతో సత్కరించి మొక్కను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది విజయ్ భాస్కర్, ఇందిర, జయమ్మ, ఆర్పీలు రాణి యాదమ్మ, స్వప్న అనిత, మాధురి భవాని హాజరయ్యారు. అదేవిధంగా స్థానిక నాయకులు మాజీ జెడ్పిటిసి పి వెంకటరామిరెడ్డి, మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జక్కు మాధవరెడ్డి, జంగారి రవి, పుల్లారెడ్డి, ఖదీర్, ముబారక్ ఖాన్, మిత్ర బృందం పారిజాత, శారద తదితరులు పాల్గొన్నారు.

# ' యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి





**-మధ్యపానానికి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి**
**-ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి**
**-కుర్మిద్ద గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు**
**-కుర్మిద్దలో కేపీఎల్ సీజన్ - 7 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం**



**ఇబ్రహీంపట్నం, జనవరి 12 ( నీలగిరి ఎక్స్ ప్రెస్**

: యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని కుర్మిద్ద సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. యువత కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో నిర్వహించిన కుర్మిద్ద ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) సీజన్ – 7 క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఉపసర్పంచ్ ఆనమోని రాజు, వార్డు సభ్యులు గోపాలి కల్పన మహేందర్, మడ్డి సురేష్, మధుర్, సముద్రాల ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ గోపాలి జోసెఫ్, గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని యువతకు సూచించారు. యువతకు చదువులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువతలోని నైపుణ్యాలను బయటకు తీయవచ్చని తెలిపారు. గెలుపోటములు ఆటలో సహజం అన్నారు. ఎప్పుడు కూడా ఆటల,పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని యువతకు సూచించారు. యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. యువకులంతా కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఆటల,పోటీలు యువత మధ్య స్నేహ,సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. వివిధ జట్ల మధ్య ఐక్యత పెరిగి స్నేహం మరింత బలపడుతుందని అన్నారు. యువత క్రీడలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు తెలివి,తేటలు పెరుగుతాయన్నారు. జీవితంలో చదువు ఎంత ప్రాముఖ్యమో, క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యం అన్నారు. క్రీడలతో యువత క్రమశిక్షణతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. అనంతరం మాజీ ఉప సర్పంచ్ గోపాలి జోసెఫ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల వైపు పోకుండా ఇలాంటి క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఎప్పటికప్పుడు క్రీడల పట్ల శ్రద్ధ చూపడం వల్ల అనేక రుగ్మతల వల్ల నుంచి బయటపడే అవకాశం లభిస్తుందన్నారు. ఈ మధ్యన యువత చెడు అలవాట్లకు, మద్యానికి, డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఆ చెడు అలవాట్ల వైపు పోకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని కోరారు. గ్రామంలోని యువతను అన్ని విధాలా ప్రోత్సహిస్తానని చెప్పారు. క్రీడాకారులకు, యువతకు తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం వివిధ టీమ్స్ కు టీ – షర్ట్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆనమోని రాజు, వార్డు సభ్యులు గోపాలి కల్పన మహేందర్, మడ్డి సురేష్, మధూర్, సముద్రాల ప్రవీణ్, నాయకులు కల్లేపల్లి రవీందర్, మహేందర్, నేనావత్ శ్రీకాంత్, నీలం శ్రీకాంత్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పంది శ్రీను, తాండ్ర కిరణ్, కల్లెపల్లి సురేష్, గోపలి మహేందర్, శ్యామ్, పంది శేఖర్, పంది శివకుమార్, అరవింద్, బలరాం, ప్రసాద్, శ్రీరామ్, గ్రామస్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు దిశానిర్దేశం.. వివేకానంద బోధనలు



యాచారం, జనవరి 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్ ) : స్వామి వివేకానంద ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని యాచారం సి.ఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. మల్కీజ్ గూడ గ్రామము లో స్వామి వివేకనంద జయంతి మరియు సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ఎం.పి.ఎల్ సీజన్ – 5 ను క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అథిలుగా యాచారం సి.ఐ నందీశ్వర్ రెడ్డి మరియు ఎస్ .ఐ మధు , గ్రామ సర్పంచ్ దేరగుల శంకర్ , ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్ తో కలసి స్వామి వివేకానంద్ నీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ ను గ్రామా పెద్దలు ఆర్గనైజర్లు యువకులతో కలిసి ప్రారంభించారు .ఈ సందర్భంగా సి ఐ నందీశ్వర్ రెడ్డి , సర్పంచ్ శంకర్ మాట్లాడుతూ దేశానికి దిశా నిర్దేశం చేయగలిగే శక్తి కేవలం యువతలోనే ఉందని నమ్మిన స్వామి వివేకానందుడు ఎక్కువ బోధనలు యువజనుల కోసం చేశారని పేర్కొన్నారు. పట్టుదలను నిర్వీర్యం చేయకండి. నిర్భయంగా ముందుకు సాగండి. విజయం దానంతట అదే వరిస్తుందశీటూ వివేకుడి బోధనలు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. అన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సద్గుణాలను అలవర్చుకోవాలన్నారు. ఈకార్యక్రమములో సర్పంచ్ దేరంగుల. శంకర్ , ఉప సర్పంచ్ రెడ్డమోని శిరీష వెంకటేష్ యాదవ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల. సుధాకర్ , మాజీ వార్డ్ మెంబర్ల ఫోరమ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొలను అనంత్ రెడ్డి , మాజీ సర్పంచ్ వి .జి మల్లేశం , మాజీ ఉప సర్పంచ్ పల్లెర్ల లింగారెడ్డి , గ్రామా వార్డ్ సభ్యులు కోలము శ్రీకాంత్ రెడ్డి , బోడ .మధు , డి . నారాయణ ,చీర పద్మ మహేష్ , మాజీ వార్డ్ మెంబెర్స్ బోడ .అనసూయ అబ్బయ్య , ఎన్ ధవలయ్య , సాయిబాబు , మరియు గ్రామా నాయకులూ, యువకులు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉద్యోగులు మరియు క్రికెట్ టోర్నమెంట్ కి సంబంధించిన ప్రాంచైజర్స్ , డోనార్స్ ,ఆర్గనైజర్లు క్రీడాకారు తదితరులు ఉన్నారు.

# రైతు కమిషన్ కార్యాలయంలో విత్తన చట్ట ముసాయిదా కమిటీ సమావేశం



**హైదరాబాద్, జనవరి 12 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
హైదరాబాద్ పట్టణ కేంద్రంలోని రైతు కమిషన్ కార్యాలయంలో విత్తన చట్ట ముసాయిదా కమిటీ సమావేశం నిర్వహించారు. రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిపాదిస్తున్న విత్తన చట్ట ముసాయిదాలపై సుదీర్ఘంగా చర్చించారు.సమావేశంలో సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, కమిషన్ సభ్యులు కేవీఎన్ రెడ్డి, భవానీ రెడ్డి, భూమి సునీల్‌తో పాటు ముసాయిదా కమిటీ సభ్యులు దొంతి నర్సింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివ ప్రసాద్ పాల్గొన్నారు. మెంబర్ సెక్రటరీ గోపాల్, ఆడిషన్ డైరెక్టర్ నర్సింహారావు, కమిషన్ అధికారులు సంధ్యారాణి, శ్రావ్య తదితరులు కూడా హాజరయ్యారు.రాష్ట్ర పరిధిలో తీసుకురానున్న విత్తన చట్ట రూపకల్పన ఏ దశలో ఉందనే అంశంతో పాటు, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న విత్తన చట్టంలో ఉన్న లోపాలు, రాష్ట్ర విత్తన చట్ట పరిధిలోకి రాకుండా ఉండే అంశాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా చర్చించారు. రైతుల హక్కులకు భంగం కలగకుండా, వారికి పూర్తి న్యాయం చేకూరేలా రాష్ట్ర విత్తన చట్టం రూపొందించాల్సిన అవసరం ఉందని కమిటీకి రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు.

# నేడు ఇండియన్ బ్యాంకు వారి అవగాహన సదస్సు




**ఎలిగేడు, జనవరి 12 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
దూళికట్ట ప్రజలకు తెలియజేయునది ఏమనగా నేడు మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇండియన్ యూనియన్ బ్యాంక్ వారి అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని గ్రామ సర్పంచ్ మారం కొమురయ్య యాదవ్ తెలిపారు. ఇందులో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన మరియు ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన కింద ఏ బ్యాంకు లోనైనా ఖాతా ఉన్న వారికి బీమా చేయబడును దీనికి మీరు మీ యొక్క బ్యాంకు పాస్బుక్ జిరాక్స్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్ మీ యొక్క నామిని ఆధార్ కార్డు జిరాక్స్ ను తీసుకొని గ్రామ పంచాయతీకి రాగలరని ఆయన కోరారు.

# తూప్రాన్‌లో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు



**తూప్రాన్, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తూప్రాన్‌లో శ్రీ సరస్వతి సేవా సమితి ట్రస్ట్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్వామిజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమానికి ట్రస్ట్ ఉపాధ్యక్షులు బొడ్డు శ్రీహరి, ఆర్ఎస్ఎస్ ఖండ వ్యవస్థా ప్రముఖుడు తాటి వెంకటేశం, నగర కార్యవాహ నరేష్, పోల శ్రీనివాస్ గుప్తా, విగ్రహ ప్రతిష్టాపకుడు గొల్ల శ్రీనివాస్, ట్రస్ట్ కోశాధికారి ఏపూరి రాజు, నగర కార్యకారిణి సంఘ యువ స్వయం సేవకులు, బాల స్వయం సేవకులు పాల్గొన్నారు.

# పెద్దపులినాగారం గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం



**మహేశ్వరం, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులినాగారం గ్రామంలో ఉదయం 4:30 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. డబిల్ గూడా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కారులో వస్తుండగా అతివేగంతో గ్రామంలోకి ప్రవేశించిన కారు స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం కింది భాగం పూర్తిగా విరిగిపోయింది. కారు మూడు రౌండ్లు తిరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. తృటిలో గ్రామస్తులు ప్రమాదం నుంచి తప్పించుకున్నారు.ఈ సందర్భంగా బిజెపి పార్టీ సీనియర్ నాయకుడు కుండే కుమార్ మాట్లాడుతూ, గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్లే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కోరారు.కుండే కుమార్ హెచ్చరిస్తూ, ఒక వారం లోపల అధికారులు చర్యలు తీసుకోకపోతే బిజెపి పార్టీ తరఫున గ్రామంలో స్వయంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికడతామని స్పష్టం చేశారు.

# గృహజ్యోతి వినియోగదారులకు గ్రీటింగ్ కార్డుల పంపిణీ



వెల్దండ, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్): వెల్దండ మండల కేంద్రంలో గృహజ్యోతి వినియోగదారులకు సంక్రాంతి కానుకగా గ్రీటింగ్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. వినియోగదారులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రీటింగ్ కార్డులు అందజేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ, మట్ట వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ శీను, ఏడిఈ శంకరయ్య, జై జానకి రామ్ నాయక్, లైన్మెన్ లక్ష్మణ్, లైన్ ఇన్స్పెక్టర్ లస్కర్, 14వ వార్డు సభ్యుడు రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రజలతో కలసి సంక్రాంతి ఆనందాన్ని పంచుకుంటూ గృహజ్యోతి వినియోగదారులకు శుభాకాంక్షలు అందజేశారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు.



ఎలిగేడు మండల కేంద్రంలో వివేకానందు జయంతి సందర్భంగా గ్రామ పంచాయతీ ఆవరణలో పూలమాల వేస్తున్న సర్పంచ్ కప్పల ప్రవీణ్.

**ఎలిగేడు, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
:మండల కేంద్రంతో పాటు పలు గ్రామపంచాయతీల ఆవరణలో సర్పంచులు సోమవారం ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎలిగేడు గ్రామపంచాయతీ ఆవరణలో జరిగిన జయంతి వేడుకల్లో గ్రామ సర్పంచ్ కప్పల ప్రవీణ్ మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ఔన్నత్యాన్ని దశదిశల చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకనంద అని ఆయన జయంతిని జాతీయ యూత్ డే గా నిర్వహించడం చాలా సంతోషమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడాల రమేష్, పల్లె కార్తీక్, నరేందర్, సమ్మక్క సారలమ్మ జాతర ఉపాధ్యక్షులు అడ్డగుంట రవి గౌడ్, అడ్డగుంట తిరుపతి గౌడ్ , కోడూరు శ్రీనివాస్ ,బాసంపల్లి వినోద్, బుర్ర శ్రీనివాస్, సుమన్, అనిల్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా స్వామి వివేకానంద 163వ జయంతి వేడుకలు...

**ఓర్వకల్లు జనవరి 12 జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మండలం లోని నన్నూరు శాఖ గ్రంథలయం నందు సోమవారం ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి, రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగతత్త్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు శ్రీ స్వామి వివేకానంద 163వ జయంతి కార్యక్రమాన్ని నన్నూరు శాఖ గ్రంధాలయం అధికారి కౌసల్య ఆధ్వర్యంలో అంగ రంగ వైబావంగా నిర్వహించారు.

# అమీర్‌పేట్ నక్ష బాటను కాపాడాలని వినతి



**మహేశ్వరం, జనవరి 12(నీలగిరి ఎక్స్ ప్రెస్**
: రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అమీర్‌పేట్ గ్రామంలో నక్ష బాట కబ్జా సమస్యపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సర్వే నంబర్లు 141, 142, 144లోని ముస్లిం కబరస్తాన్ భూమి, అలాగే 110, 111లోని చెరువు నక్ష బండ్ల బాటను అన్యాయంగా ఆక్రమిస్తున్నారని గ్రామ కమిటీ సభ్యులు ఆరోపించారు.రైతులు పొలాలకు వెళ్లే మార్గం అయిన నక్ష బాట కబ్జాకు గురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని అరికట్టాలని కోరుతూ మహేశ్వరం మండల డిప్యూటీ ఎమ్మార్వో, తహసీల్దార్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. రెవెన్యూ సర్వే, వక్ఫ్ బోర్డు సంయుక్త సర్వే జరిగినప్పటికీ కొందరు వ్యక్తులు కలిసి భూమిని ఆక్రమిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.అమీర్‌పేట్ గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ జలాలుద్దీన్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల చైర్మన్ మమ్మద్ ఇర్షాద్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, గ్రామ పెద్దలు బస్వా యాదయ్య గౌడ్, ఆవుల యాదయ్యతో పాటు గ్రామ ముస్లింలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని భూమిని కాపాడాలని అధికారులను కోరారు.గ్రామస్తులు తక్షణమే చర్యలు తీసుకొని నక్ష బాటను కాపాడి, కబ్జాలను అరికట్టాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.